

అన్నింటినీ మించిన నేరం అన్యాయంతోనూ, అక్రమంతోనూ రాజీ పడటమే..

\- సుభాష్ చంద్రబోస్


REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 122 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (27-11-2022) | పేజీలు : 10


## వితండం... బూతుల పంచాంగమే వైసీపీకి తెలుసు!

- సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందడం లేదు.
- ఈ ముఖ్యమంత్రి తీరు పట్ల ప్రజల్లో ఏవగింపు మొదలైంది
- ఉపాధి లేక, వలసలతో యువత అల్లాడుతున్నారు. .
- వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఉంది.
- ఉత్తరాంధ్ర సహజ వనరులను దోచేస్తున్నారు.
- విజయనగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్




**విజయనగరం, (జనస్వరం) :** 'వితండ వాదన.. అవగాహన లేమి తప్ప ఈ ముఖ్యమంత్రికి ఏమి తెలీదు. బటన్లు నొక్కడమే తనకు తెలిసిన విద్యగా, సంక్షేమం పేరుతో మొత్తం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ముఖ్యమంత్రి చేస్తున్న పాలన పట్ల ప్రజల్లో ఏవగింపు మొదలైంద'ని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లా నియోజకవర్గాల సమీక్షల కోసం వచ్చిన ఆయన శనివారం ఉదయం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ప్రకటనల పేరుతో, సంక్షేమం చేస్తున్నామని ప్రజల్ని మోసం చేస్తున్నారు. అందుతున్న సంక్షేమం కూడా నికరంగా అందడం లేదు. సంక్షేమ పథకాలకు ఒక దిశా దశ లేదు. పింఛన్లు మంజూరు, రేషన్ కార్డులు ఇవ్వడం


వివరాలు 4 లో ...


# బీసీలు ఐక్యంగా ఉంటే రాష్ట్ర భవిష్యత్ శాసించేది వారే

- రాజకీయ చైతన్యంతో.... ఒకరిని ప్రాధేయపడే పరిస్థితి మార్చండి.
- కులానికో పదవి... రూ. 75 వేల జీతం ఇచ్చి నోరు మూయిస్తున్నారు.
- కులంలో కొంతమంది చెంచాలు... కుల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు.
- బీసీల్లో ఐక్యత లోపిస్తే కొంతమంది వ్యక్తుల సమూహానికి లొంగాలి.
- తూర్పు కాపుల సమస్యల పరిష్కారానికి జనసేన అండగా ఉంటుంది.
- ముఖ్యమంత్రి అజ్ఞానంతో మాట్లాడుతున్నారు.
- మంగళగిరిలో తూర్పు కాపు సంక్షేమ సంఘం సమావేశంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**మంగళగిరి, (జనస్వరం) :** కులాలను వాడుకొని నాయకులు ఎదుగుతున్నారు తప్ప... కులాలు మాత్రం వెనకబడిపోతున్నాయని, ప్రతి కులం లోనూ ఈ సమస్య బిఉందని జనసేన పార్టీ అధ్యకులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. సంఖ్యా బలం లేని కులాలు ఎంత ఐక్యతగా ఉంటాయో... సంఖ్యా బలం ఉన్న కులాలు కూడా అంతే ఐక్యతతో ఉంటే భవిష్యత్తులో రాష్ట్రం వారి చేతిలో ఉంటుందని అన్నారు. బీసీ కులాలకు ఒకొక్క దానికి ఒక్క కార్పొరేషన్లు పెట్టి కులానికి పదవి, రూ. 75 వేలు జీతం పడేస్తే కులం మొత్తం మారు మాట్లాడకుండా ఉంటుందన్న భావన మారాలని, హక్కుల కోసం దేహీ అనే పరిస్థితి నుంచి హక్కులు సాధించుకునే పరిస్థితికి బీసీలు ఎదగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. శనివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కులం, మతం, ప్రాంతాలను ఉద్దేశించి మాట్లాడాలంటే ఏ రాజకీయ పార్టీకైనా కొద్దిగా ఇబ్బందికరమైన పరిస్థితి, ఒక మాట అటు ఇటు మాట్లాడితే ఇంకొకరిని బాధపెట్టినట్టు అయిపోతుంది. చిన్నవాటి నుంచి మానవత్వాన్ని ఇష్టపడ్డాను తప్ప కులాన్ని వేరే కోణం నుంచి చూస్తాను. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఏ నాయకుడికైనా కులం, మతం, ప్రాంతం అనే విషయాలు భయపడకుండా మాట్లాడాల్సిన అవసరం ఉంది. నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను కాబట్టి సామాజిక రుగ్మతలను సోషల్ డాక్టర్ మాదిరి చూస్తాను.

**వైసీపీ నాయకులు ఏం చేశారు?**

ఉత్తరాంధ్రలో అత్యధిక జనాభా ఉన్న సామాజిక వర్గాల్లో తూర్పు కాపు ఒకటి. ఉత్తరాంధ్ర వలస కూలీల్లో ఎక్కువ మంది వాళ్లే ఉంటారు. ఒక ఎంపి, ఒక మంత్రి, ఐదుగురు ఎమ్మెల్యేలు ఆ సామాజిక వర్గం నుంచి చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 1946 లక్షల మంది సంఖ్యాబలం ఉండి కూడా సమస్యల తీర్చండి అని ప్రాధేయపడటం బాధాకరం.

**అప్పీల్ చేయగలను**

ఉమ్మడి రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉన్న 26 కులాలను తెలంగాణలో తీసేశారు. తీసేసిన రెండు నెలలకు తూర్పు కాపులు నా దగ్గరకు వచ్చారు. మాకు అన్యాయం జరిగిందని చెప్పారు. ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో తీసేశారు. అధికారం చేతిలో ఉంటే ఎంతో కొంత చేయగలం. అది లేనప్పుడు కేవలం అప్పీల్ మాత్రమే చేయగలను. వైసీపీ నాయకులకు మీరు మద్దతు పలికారు. లేకపోతే అంత మెజారిటీ వచ్చేది కాదు. తూర్పు కాపులు ఒక బలమైన ఓటు శాతం వేశారు. వీరు తెలంగాణలో 26 కులాలను బీసీల్లో ఉంచమని కూడా చెప్పలేదు. ఉత్తరాంధ్రలో తూర్పు కాపులకు ఓసీబీ రిజర్వేషన్ అమలు చేయడం లేదు. లంచం ఇస్తే తప్ప ఓబీసీ సర్టిఫికేట్ రాని పరిస్థితి ఉంది. ఈ పరిస్థితి మారాలంటే... బీసీ కులాల నుంచి నాయకత్వం పెరగాలి. అలా కాకుండా కొంతమందికి పట్టు కడతాం అంటే.... ఇంకా ఇబ్బందికర పరిస్థితులు భవిష్యత్తులో ఎదురవుతాయి. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలని కోరుకుంటున్నాను. దేశ భావన, రాష్ట్ర భావన పెట్టుకోకపోయినా కనీసం కుల భావన అయిన పెట్టుకోండి. అలా అయిన కులం వృద్ధిలోకి వస్తుంది. కులంలోని వ్యక్తులు బాగుపడతారు. ప్రతి కులంలో కొందరు ఉంటారు..


వివరాలు 4 లో ...







## వైఫల్యాల వైకాపా!!




ఏడాది గడిచిన ఎటువంటి సహాయం అందని అన్నమయ్య డ్యాం వరద బాధితులు!

**ఎడిటోరియల్**

# ఉచిత పథకాలు, తాయిలాలతో అభివృద్ధి సాధ్యమా?

ప్రజల జీవన ప్రమాణాలు పెంపుదల సామాజిక అభివృద్ధి సాధన, వ్యక్తిగత అభివృద్ధి కోసం ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పథకాలు ప్రవేశ పెట్టాల్సి ఉంది. ప్రభుత్వం ప్రజాకర్షణ కోసం దాని ఖజానాని దివాళా తీయించడం ఈరోజుల్లో ఎక్కువ అయిపోయింది. పండిట్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రాజెక్టులు, విద్యుత్, రహదారులు ఏర్పాటు కార్యక్రమాలు చేపట్టడం వలన నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతీ రాష్ట్రంలో సాగునీరు, త్రాగునీరు కొరత లేకుండా ఉంది. ఆంధ్ర రాష్ట్ర ఉమ్మడి ముఖ్యమంత్రి గా భాధ్యతలు చేపట్టిన ప్రకాశం పంతులు ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించి ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం ఆనకట్ట వంటి నిర్మాణాలు చేపట్టి రాష్ట్రాన్ని సుభిక్షం చేశారు. ఇందిరాగాంధీ హయాంలో “ గరీబి హటావో” నినాదంతో ప్రవేశపెట్టి 20 సూత్రాల పథకం వల్ల ప్రజలు విద్యా, ఆర్థిక, సామాజిక రంగాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధించారు. ఇక మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు అప్పటి సామాజిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని 1983 లో అధికార పగ్గాలు చేపట్టిన ఎన్టీఆర్ కూడు, గుడ్డ, నీడ కల్పనలో భాగంగా కిలో 2 రూపాయలకే బియ్యం, జనతా వస్త్రాల పథకం, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ప్రవేశ పెట్టి అందరి మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తరవాత చంద్రబాబు నాయుడు, వైఎస్సార్ ఉచిత పథకాలకు తెరతీశారు. చంద్రబాబు హయాంలో రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు ఇతర వర్గాల వారికి ఉచిత కానుకలు అందజేశారు. ఈ పథకాలను డీలర్లు సొమ్ము చేసుకున్నారనే అభియోగం ఉంది. కావలసినవి తోఫాలు, కానుకలు కావు వేళకు నాణ్యమైన సరుకులు. కావాల్సినవి పసుపు కుంకుమ కాదు, ప్రజల కోసం అభివృద్ధి పనులు కావాలి.

ఇక వైఎస్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమే అయినా, ఈ పథకం అమలులో అనేక లోపాలు ఉండడంతో ఆసుపత్రుల యాజమాన్యాలు సొమ్ముచేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. “పేరు గొప్ప ఊరు దిబ్బ” అన్న చందంగా పథకాలకు తండ్రి, కొడుకుల పేర్లు పెట్టుకుని, ప్రజల సొమ్ము ప్రయివేటు పరం చేస్తున్నారు. ఇక ప్రస్తుత ప్రభుత్వం చాలా ఉచిత పథకాలను ప్రవేశ పెట్టింది. అమ్మఒడి, చేయూత, వృత్తిదారులకు, కళాకారులకు చేయూత, పింఛన్లు పెంపుదల, రైతు భరోసా వంటి పథకాలు మంచివే. అయితే ఈ పథకాలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పుడు పూర్తి స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి. ఈ ఉచిత పథకాలు మరియు తాయిలాలు కోసం ప్రభుత్వం, మౌలిక సదుపాయాల కోసం, విద్య కోసం మరియు వివిధ కార్పొరేషన్ల నుండి నిధులను బదిలీ చేసుకుంటుంది. పైగా ఇచ్చే తాయిలాలు కూడా తమ వారికే లబ్ది చేకూరేవిధంగా, తమకి అక్కరలేని వర్గాలకు అందకుండా పక్షపాత ధోరణి తో వ్యవహరిస్తోంది. తెలియక సామాన్య ప్రజలు మోసపోతున్నారు. ఏపీలో కరోనా వ్యాప్తి మొదలయ్యాక క్షిణించడం మొదలుపెట్టిన ఆర్థిక పరిస్థితిలో ఇప్పటికీ ఏ మార్పు లేదు. అప్పట్లో జీతభత్యాలు ఇచ్చేందుకు కూడా డబ్బు లేకపోవడంతో సగం చెల్లింపులే చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికీ దాదాపు అదే పరిస్థితుల్లో ఉంది. కాకపోతే ఆలస్యంగా చెల్లింపులు పూర్తి చేస్తున్నారు. అయినా రాష్ట్రంలో సంక్షేమ పథకాల పందేరం మాత్రం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఈసారి పింఛన్ ఎప్పుడిస్తుందో తెలియని పరిస్థితి.

“కూసే గాడిద వచ్చి మేసే గాడిదని చెడగొట్టినట్లు” కష్టపడి సంపాదించ కునే వాడికి సోమరి చేసే విధంగా ప్రభుత్వం తాయిలాలు ప్రకటించడం ఆహ్వానించదగ్గది కాదు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా దీవెన, కానుకలు ఇవ్వడం ఎంత వరకు సబబు. ఒక చేత్తో ఇచ్చి, మరొక చేత్తో లాక్కోడం విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం పాటిస్తున్న విధానం. ఒక చేత్తో ఇస్తున్నారు మరో చేత్తో లాక్కుంటున్నారు. రైతుకు కావాల్సింది గిట్టుబాటు ధర మరియు సరైన సమయానికి ఎరువులు అనే భరోసా అంతే కానీ ఊరకనే ఇచ్చే సొమ్ము ఏమాత్రం కాదు. రైతుకి ప్రతి సంవత్సరం 7500 ఇస్తున్నాడు. కానీ, గిట్టుబాటు ధర లేక, దళారీల వ్యవస్థతో ఏకరాకు దాదాపుగా 20వేల రూపాయల నష్టపోతున్నాడు. మత్స్యకార భరోసా అని సొమ్ములు ఇచ్చి, డీజిల్ మీద పన్నులు పెంచి ఇచ్చిన సొమ్ము లాగేస్తున్నారు. ఆసరా, భరోసా, కానుక, తోఫా అని పేర్లు పెట్టి ఇచ్చినవన్ని కరెంటు, బస్సు, పెట్రోల్ చార్జీలు పెంచి లాగేస్తున్నారు

నేతన్న హస్తం అని ఇచ్చి, నూలు రేట్లు పెంచి కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో లాగేస్తున్నారు. వాహన మిత్ర పేరుతో రూపాయి ఇచ్చి, పెట్రోల్ చార్జీలు, జరిమానాలతో రెండు రూపాయలు లాగేస్తున్నారు.. వీటి వలన ప్రజలపై చెడు ప్రభావం పడుతుంది,ఎప్పుడు ప్రభుత్వం ఉచితానుచితాలు ఇస్తుందా అని ఎదురుచూస్తు కష్టపడటం మానేసే రోజులు ముందు ఉన్నాయి. వీటి వలన ప్రజలపై చెడు ప్రభావం పడుతుంది. ఎప్పుడు ప్రభుత్వం ఉచితానుచితాలు ఇస్తుందా అని ఎదురుచూస్తు కష్టపడటం మానేసే రోజులు ముందు ఉన్నాయి.

సాధారణంగా ఏ రాష్ట్రంలో అయినా అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమానంగా పరుగులు తీయిస్తామని ప్రభుత్వాలు చెబుతుంటాయి. అయితే వీటి అమల్లో కీలకమైన ఉద్యోగుల జీతభత్యాలను పెండింగ్ లో పెట్టి వాటిని పరుగులు తీయించే దుస్సాహసం ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయదు. ఎందుకంటే ప్రభుత్వ పాలన కానీ, పథకాల అమలు కానీ చేయాలంటే తిరిగి అదే ఉద్యోగులు ప్రభుత్వం కూడా చేయదు. ఎందుకంటే ప్రభుత్వ పాలన కానీ, పథకాల అమలు కానీ చేయాలంటే తిరిగి అదే ఉద్యోగులు తప్పనిసరి కాబట్టి. కానీ ఏపీలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటోంది. తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్నా లెక్కచేయకుండా సంక్షేమ పథకాల వైపు ప్రభుత్వం పరుగులు తీస్తుంది. గతేడాది అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ ఓటర్లకు ఎన్నో హామీలు గుప్పించింది. వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేయాలని ఆదేశాలు ఇస్తున్నారు. ఉన్న వాటికి తోడు నెలకో కొత్త పథకం జాబితాలో వచ్చి చేరుతోంది. హామీ ఇచ్చిన పథకాలకు తోడు ఎప్పటికప్పుడు తోచిందే తడవుగా కొత్త పథకాలను కూడా ప్రకటించేస్తున్నారు. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులవుతోంది. ప్రభుత్వం ఇలా ఉచిత పథకాల పేరుతో ధనం వెదజల్లుతుంటే, ఆ మొత్తాన్ని సాధారణ పౌరులే తిరిగి చెల్లించాలి. ఎప్పుడు పన్నులు ధనవంతులే చెల్లించరు, పేదవారు కూడా అగ్గిపెట్టెలు నుండి వజ్రాల వరకు పన్నులు చెల్లించవలసి ఉంటుంది. ఓట్ల రాజకీయం పక్కనపెట్టి డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి అర్హులకు పథకాలు అందేవిధంగా ప్రయత్నించాలి. అంతే కాకుండా ప్రజలు సోమరితనం వైపు దృష్టి సారించకుండా బ్రతకడం నేర్చుకునే విధంగా ప్రభుత్వం అవగాహన కల్పించకుంటే ఉచిత పథకాలు అందించే రాష్ట్రాలు “వెనిజులా “దేశంలా మారే ప్రమాదముందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

రాజకీయ పార్టీలు ఓటరు యొక్క విధేయత గెలవడానికి ఎన్నికల సమయానికి లేదా ఎన్నికల ముందు ఉచిత పథకాలను ప్రారంభిస్తున్నాయి. ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి అంతే కానీ ఉచిత పథకాలపై కాదు. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (NUEPA) వారు కూడా ఉచిత పథకాలు అంత మంచివి కాదు అని పేర్కొన్నారు. దీంతో ఇదంతా ఓ ఫాల్స్ ప్రెస్టేజ్ వ్యవహారంగా మారిపోతోంది. సాధారణ ప్రజలకు అభివృద్ధిని అందించడంలో పార్టీలు మరియు ప్రభుత్వాలు విఫలమవడం “ఫ్రీబీస్” యొక్క దుగ్విషయానికి దారితీసింది. ఉచిత పథకాల వలన ప్రభుత్వ వ్యయం పెరుగుతుంది. దీని మూలంగా లోటు పెరుగుతుంది. అవసరమైన పనులకు, ప్రాజెక్టులకు నిధులు సరిపోవు. ఉచిత పథకాలు మరియు సబ్సిడీలు అధికంగా ఇస్తే అది పరోక్షంగా ప్రజల దగ్గర ఉండే డబ్బును పెంచుతుంది, ప్రజలు అనవసరంగా డబ్బు ఖర్చు చేయడం ప్రారంభిస్తారు, ఇది డిమాండ్ – సరఫరా అసమతుల్యత గొలుసుకు దారితీస్తుంది, డిమాండ్ పెరుగుతుంది కాబట్టి ధరలు పెరుగుతాయి మరియు ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదని మనకు తెలుసు. ప్రజలకు కావాల్సింది ఉపాధి, నాణ్యమైన సరుకులు, మేలు రకం ఎరువులు, ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్య అంతే కానీ ఉచిత పథకాలు, తాయిలాలు కావు.

పురాణాల్లో బాగా ప్రాచుర్యం ఉన్న ఉచితాల గురించి ఒక సన్నివేశాన్ని మీకు వివరిస్తాను. కృష్ణుడు ధర్మరాజుని ఒక రాజ్యానికి తీసుకు వెళ్ళాడు. ఆ రాజ్యం మహాబల చక్రవర్తి గారి పాలనలో ఉండేది. అక్కడ ఒకరి ఇంట్లోకి వెళ్లి నీళ్లు అడిగారు. ఆ ఇంటిలోని ఆమె వారికి బంగారు గ్లాసులో నీళ్లు ఇచ్చింది. వారు తాగేసాక ఆమె ఆ గ్లాస్ ను బయట విసిరేసింది! ధర్మరాజు ఆమెతో.. ఏంటమ్మా బంగారాన్ని దాచుకోవాలి కానీ ఇలా వీధిలో పడేస్తే ఎలా? అని చెప్పడంతో ఆమె మా రాజ్యంలో ఒక్కసారి వాడిన వస్తువును మళ్ళీ వాడము అని బదులు చెప్పి లోనికి వెళ్ళిపోయింది!!! ఆ రాజ్యపు సంపదను గురించి ఆలోచిస్తూ ఆశ్చర్యపోయాడు ధర్మరాజు. ఇక రాజును కలవడానికి ఇద్దరు వెళ్లారు. రాజా.. ఈయన ప్రపంచంలోనే ఎక్కువ ధర్మాలు చేసిన వ్యక్తి. పేరు ధర్మరాజు అని చెప్పాడు. అయినా ఆ రాజు ధర్మరాజు ముఖం కూడా చూడలేదు సరికదా కృష్ణుడితో ఇలా అన్నాడు. కృష్ణా.. మీరు చెప్పిన విషయం సరే కానీ నా రాజ్యంలో ప్రజలకు సరిపడా పని ఉన్నది, అందరి దగ్గరా సంపద బాగా ఉన్నది, నా రాజ్యంలో అందరికి కష్టపడి పనిచేయడం ఇష్టం, ఇక్కడ బిక్షం తీసుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అందువల్ల దానధర్మాలకు ఇక్కడ తావులేదు, ఇక్కడ ఎవరికీ దానాలు తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఈయన రాజ్యంలో బీదవాళ్లు ఎక్కువగా ఉన్నట్టు ఉన్నారు.. అందుకే అందరూ దానాలు అడుగుతూ వస్తున్నారేమో ఈయన రాజ్యంలో అంతమందిని పేదవారిగా ఉంచినందుకు ఈ రాజు మొఖం చూడాలంటే నేను సిగ్గుపడుతున్నాను అన్నారు! తన రాజ్యస్థితిని తలచి సిగ్గుపడి తల దించుకున్నాడు ధర్మరాజు! సహాయం అనే పేరుతో ప్రజలు అడుక్కుతినేలా మార్చడం.. ఉచితం అనే పేరుతో ప్రజలను సోమరులుగా మార్చిన దేశం ఎప్పటికైనా తల దించుకోవాల్సిందే అని చక్కగా వివరించారు.

By
గణేష్ నాయుడు టంకాల
ట్విట్టర్ ఐడి : @SingleHand_gani



# వీర సాగరం గిరిజనులకు న్యాయం చేయాలి

**జనసేన నాయకులు ఆదాడ మోహనరావు**



**విజయనగరం (జనస్వరం) :** బాడంగి మండలం, వీరసాగరం గ్రామంలో చేపల చెరువులమీద బతికే గిరిజనలను, అదికార రాజకీయ నాయకులు, అధికారులు, మత్యకార సొసైటీ వారు కలసి అత్యంత దారుణంగా కలక్టర్ ఆదేశాలను, ప్రభుత్వ జి.ఓ.లను పక్కన పెట్టి,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఆ గిరిజనులకు జీవనాధారం లేకుండా చేసి ఇబ్బందులు గురిచేస్తున్న గిరిజనులకు జనసేన పార్టీ అండగా నిలిచింది. వీరికి న్యాయం చేయాలని జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శాంతియతంగా నిర్వాసితులతో ధర్నా నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ వీరసాగరం గ్రామంలో గిరిజనులకు వైసిపి ప్రభుత్వం కల్పించిన గడువు మూడునెలలు గడిచినా సహకార సంఘం, అధికార పార్టీ నాయకులు, డబ్బులు కట్టించుకోకుండా గిరిజనులకు మానసికంగా, వ్యక్తిగత దూషణలతో అవమాన పరుస్తున్నారని ఇటువంటి గిరిజనులకు న్యాయం చేయాలని కోరుతూ, కలక్టర్ కు వినతిని సమర్పించాలని, జిల్లా కలెక్టర్ అక్కడికక్కడే ఆర్.డి.ఓ. ను పిలిచి, వీరసాగారం గ్రామాన్ని సమస్యాత్మక గ్రామంగా గుర్తించి, గిరిజనులకు న్యాయం చేయాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన కలక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, త్వరలోనే గిరిజనులకు సహకార సంఘం ద్వారా డబ్బులు కట్టించుకొని, జీవనాధారమైన చేపలు చెరువులను అప్పజెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు త్యాడ రామకృష్ణారావు (బాలు) వీర సాగరం గ్రామస్థులు, దళిత, గిరిజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో పాలకులు మారిన వలసలు మాత్రం ఆగడం లేదు : ఎరుకుల పార్వతి

**ఆదోని (జనస్వరం) :** ఉపాధి పని చూపడంలో అధికారులు విఫలమయ్యారని జనసేన వీరమహిళ ఎరుకుల పార్వతి అన్నారు. ఉన్న ఊర్లో ఉపాధి లేకపోవడంతో పొట్ట చేతపట్టుకుని ఇతర పట్టణాలకు నగరాలకు తరలిపోతున్నారు. ముఖ్యంగా ఆదోని డివిజన్లోనే కోసిగి ఎమ్మిగనూరు మంత్రాలయం ఆలూరు హొళగుంద కోడుమూరు మండలాల నుంచి ఈ ఏడాది కూడా వలసలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ బెంగళూరు గుంటూరు ముంబైలకు తరలి వలస వెళుతున్నారు. కొంతమంది వారి పిల్లలను కూడా తీసుకుని వెళుతున్నారు. మండలాల్లో స్థానికంగా పనులు లేకపోవడంతో ఉపాధి కోసం దూర ప్రాంతాలకు పట్టణాలకు వలస వెళుతున్నారన్నారు. అధికారులు మాత్రం వలసలు వెళ్ళవద్దు గ్రామాల్లో ఉపాధి పనులు కల్పిస్తామని చెబుతున్నారే తప్ప పూర్తిస్థాయిలో వలసలు నివారించడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తపరిచారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లోని ఉపాధి కల్పించే వలసలు నివారించాలని అన్నారు.



## రోజురోజుకు పెరుగుతున్న జనసేన సమీకరణ




**ఎచ్చెర్ల (జనస్వరం) :** వచ్చే ఎన్నికలలో ఎచ్చర్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలిపే లక్ష్యంగా నిరంతరం నియోజకవర్గంలో అనేక అనేక సమస్యలపై పోరాడుతూ, సేవా కార్యక్రమంలో ముందుంటున్నారు జనసేన నాయకురాలు కాంతిశ్రీ. జన సైనికులకు తోడుగా ఉంటూ, పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తూ, నియోజవర్గంలో కేడర్ ను ఉత్సాహంపరిచే విధంగా ముందుకు తీసుకెళ్తున్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆత్మీయ కలయిక, డొక్కా సీతమ్మ వనభోజన కార్యక్రమం నిన్న బెజ్జిపురంలో 2000 వేల మందితో నిర్వహించారు. వనభోజనాలు పూర్తయిన తర్వాత బెజ్జిపురం జంక్షన్ నుంచి ఎచ్చెర్ల వరకు భారీ ర్యాలీ జనసైనికులతో కలిసి ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాబోయే సీఎం పవన్ కళ్యాణ్, కాబోయే ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాంత్రిశ్రీ అమ్మ అంటూ నినాదాలు జనసైనికులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహణ వైస్ ప్రెసిడెంట్ డా, విశ్వక్సేన్, కొచ్చర్ల జనసేన సర్పంచ్ బసవ గోవిందద్ రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌తోనే నా ప్రయాణం : యువనేత గురాన అయ్యాలు



**విజయనగరం (జనస్వరం) :** జనసేన అదినేత పవన్ కళ్యాణ్ తో కలసి ప్రయాణించేందుకు నిర్ణయం తీసుకున్నానని, త్వరలోనే మంచి ముహూర్తం చూసి జనసేన పార్టీలో చేరుతానని ప్రముఖ వ్యాపారవేత్త, సంఘసేవకులు, యువనేత గురాన అయ్యలు అన్నారు. సోమవారం ఉదయం అర్.టి.సి. కాంప్లెక్స్ వద్దనున్న హెూటల్ జి.ఎస్.ఆర్. ఇంటర్నేషనల్లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 న హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ ను మర్యాద పూర్వకంగా కలిశానని,స్వతహాగా మెగా ఫ్యామిలీకి అభిమానినని,గతంలో ప్రజారాజ్యం పార్టీ, యువరాజ్యం విభాగంలో పనిచేశానని, పవన్ కళ్యాణ్ ఆయన ఆలోచనా విధానాన్ని ముందునుండి చూసిన వాడినని, అందుకే పవన్ కళ్యాణ్ ఆశయాలకోసం నడుద్దామని నిర్ణయించానని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన మాట్లాడుతూ అన్యాయమైన, స్వార్థపూరిత రాజకీయ పాలనావ్యవస్తను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెబుతూ, జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ పోరాటస్ఫూర్తి, అందరికీ సమన్యాయం, మంచి చేయాలనుకునే పవన్ నాయకత్వం నచ్చిందని, మంచి సుపరిపాలన ఇచ్చే పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని అందరూ బలపరిచే సమయం ఆసన్నమైందని అన్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో పనిచేసినవారు, వివిధ పార్టీల్లో కష్టపడినా గుర్తింపు లేనివారు జనసేన పార్టీలో చేరి మద్దతు ఇవ్వాలని కోరారు. మర్రిచెట్టు కింద ఉన్నారా,మల్లె చెట్టు కింద ఉన్నారా అని ఓ పత్రికా విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ నేను ఎప్పుడూ నా ఆలోచనా ధోరణితో నా సొంత నిర్ణయాలతోనే ముందుకెళ్తానని,ఏ చెట్టుకింద ఉండే వాడినికాదని స్పష్టం చేశారు. జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి, జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలను, స్థానిక సమస్యలపై అధినేత పవన్ కళ్యాణ్ దృష్టిలో పెట్టి, వాటిపై పోరాడుతూ పార్టీ బలోపేతం దిశగా ముందుకెళ్తనని తెలిపారు.

## నారీస్వరం

### ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న వైసీపీ

ప్రజాస్వామ్య బద్ధంగా అధికారం చేపట్టి ప్రజలను పాలించటం అంటే బటన్ నొక్కి ఖాతాల్లో డబ్బులు వేయటం అనుకుంటున్నారు నేటి పాలకులు. 'ఏరు దాటేదాక ఓడ మల్లయ్య, ఏరు దాటాక బోడి మల్లయ్య' అన్నట్లు ఓట్లను నోట్లతో కొని సంపాదించిన అధికారం ప్రజలను అవసరం తీరాక పట్టించుకోవటం లేదు. కోట్ల ప్రజల ఆకాంక్షలు ఆశలు అడియాసలే.

పరిపాలనలో తప్పులను లోపాలను గత ప్రభుత్వాల తప్పులుగా నెత్తివేయటం ప్రశ్నిస్తే పాలన యంత్రాంగంలో పదవులు నిర్వహిస్తున్న మంత్రులు, వారి సామంతులు, వంది మాధి గదులు నోటికి వచ్చినట్లు తిట్టడం, ఒకరి మీద ఒకరు బురద జల్లటం ఆనవాయితీ అయింది. పరిధులు దాటి పదవుల స్థాయి మరిచి బూతుల పంచాంగం అందుకొని విలువ పోగొట్టుకుంటున్నారు.

కళ్ల ముందు ఏ తప్పు జరిగినా, అన్యాయం జరుగుతున్నా ప్రశ్నించే తత్వం ఉండి తీరాలి. రాజకీయ నాయకులు అర్హత ఉంటేనే పదవుల్లో ఉండాలని నిలదీసే ధైర్యం, వందల వేల కోట్లను స్కాములు చేస్తూ ప్రజాధనాన్ని మింగేస్తూ, అన్యాయంగా దోచేస్తుంటే చూస్తూ ఉండటం అవివేకం అవుతుంది.

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అసంబద్ధ నిర్ణయాలు, విధి విధానాలు, వ్యవస్థల్లో లోపాలను ప్రశ్నిస్తే, ప్రశ్నించినా వారిపై పగబట్టి కక్ష్య తీర్చుకుంటున్నారు. ఇదేమని అడిగితే అరెస్టులు చేస్తున్నారు. ఎవరో ఒకరు పూనుకొని ప్రశ్నించకపోతే నియంతృత్వమే అవుతుంది కానీ ప్రజాస్వామ్యం కాదు. ప్రశ్నించాల్సిన ప్రత్యర్థి పార్టీలు, బాధ్యత గల పౌరులు మౌనంగా ఉండటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ప్రశ్నించడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను, కష్టాలను ఎదుర్కోలేక చాలామంది నిశ్శబ్దంగానే ఉంటున్నారు. అందరూ నాకెందుకు అనుకుంటే వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయి. కాబట్టే పాతికేళ్లు ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో, కొత్త తరం రాజకీయ శక్తిగా ఎదుగుతున్న జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, తప్పులుంటే వెల్లడి చేస్తూ, నిజాలను నిగ్గుతేలుస్తూ ప్రభుత్వానికి ప్రత్యర్థిగా మారింది. ఏ రాజకీయ పార్టీకైనా మనుగడ కొనసాగాలంటే మరో రాజకీయ పార్టీని ఎదగనివ్వదు. కానీ ఎన్ని రకాల సమస్యలు సృష్టించినా, అవరోధాలు సృష్టించి అడ్డుకున్నా ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిస్తుంది.

ఏ తరహా యుద్ధమైనా చేయటానికి సిద్ధం అంటూ నిరంతర పోరాటం చేస్తూనే ఉంది. దాడులు చేసినా, జైలుకు పంపినా, కేసులు పెట్టినా నిర్భయంగా నిజాలను వెలికితీస్తూనే ఉంది. విధానాలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు, విమర్శలు చేస్తూ విలువలు మరిచి విజ్ఞత లేకుండా పరుష పద జాలం ఉపయోగించటం. ప్రజోపయోగమైన అభివృద్ధి చూపలేరు కానీ పనికిరాని వితండవాదం చేస్తారు. ఆఖరికి ముఖ్యమంత్రి సైతం తన స్థాయిని మరిచి జనసేన పార్టీని రౌడి సేన అని సంభోదించటం అనుచితం.

అసమర్థ పాలన కొనసాగిస్తూ, అప్పులు కుప్పలుగా చేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టి ఏదో ఘనకార్యం చేస్తున్నట్లు ఆర్భాటాపు ప్రచారాలు చేయటం తప్ప ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక మాటలు, చేతల ఎదురు దాడులు. ప్రభుత్వాధినేత మొదలు, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన 151 మందిలో నేర చరిత్ర లేని వారిని వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. అసలు నేర చరిత్ర అనేది వైసీపీలో అదనపు అర్హతగా మారిపోయింది. ఆర్థిక నేరాలకు గాను 16 నెలలు జైలు శిక్ష అనుభవించి, బెయిలుపై ఎన్నికల్లో అధికారం చేపట్టి, వారం వారం కోర్టు వాయిదాలు ఏదో ఒక కారణంతో గైర్హాజరు అయ్యే ముఖ్యమంత్రి, ప్రజల కోసం ప్రజా క్షేత్రంలో తన దైన శైలితో ప్రస్థానం సాగిస్తూ జనసేన పార్టీ ప్రజాదరణ పొందుతుంటే జీర్ణించుకోలేక ఇలాంటి తప్పుడు ప్రేలాపనలు చేస్తూ గడిపేస్తున్నారు. అన్యాయం జరిగితే ఆగేది లేదు అసహాయులకు అండగా ఉంటూ ప్రశ్నించే హక్కును దెబ్బతీయడానికి పాలకవర్గాలు ఎంత ప్రయత్నించినా ఎక్కడా రాజీ పడకుండా తమ లక్ష్య సాధన లో నిమగ్నమై పోరాడుతూ సాగుతోంది.. జనసేన

**తూర్పు దిక్కు ఎరుపెక్కి**
**మార్పు కొరకు తల ఎత్తి**
**ప్రశ్నించే హక్కే ఈ జనసేన**
**కళ్ళు తెరిచి ఎలుగెత్తి**
**కుళ్ళు కడగా యువశక్తి**
**నిలదీసే హక్కే ఈ జనసేన**

- నారీస్వరం

# బీసీలు ఐక్యంగా ఉంటే రాష్ట్ర భవిష్యత్ శాసించేది వారే

(మొదటిపేజీ తరువాయి)

కాన్షీరాం భాషలో చెప్పాలంటే చెందాలు. స్వలాభం కోసం కుల ప్రయోజనాలను పణంగా పెడతారు. 2024 ఎన్నికల తరువాత ఇలాంటి మీటింగ్స్ మళ్లీ జరగకూడదు. ఎలాంటి మీటింగ్స్ జరగాలంటే ఫలానా కురిటీ సత్యం నాయుడు అనే రంగస్థల కళాకారుడికి ఫలానా అవార్డు ఇవ్వాలి అనే చర్చించుకునే స్థితిలో మీటింగ్స్ జరగాలి, అలాంటి పరిస్థితుల్లో తూర్పుకాపులను చూడాలి. వాళ్ల మాటలు వినకపోతే బెదిరిస్తారు. కేసులు పెడతారు. చంపిస్తామని అంటారు. ఇప్పుడు పోరాడకపోతే జీవితాంతం వాళ్ల మోచేతి నీళ్లు తాగుతూ బతకాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. కలిసి కట్టుగా ఒక నిర్ణయం తీసుకోండి. కుల ప్రయోజనాలను కాపాడే నాయకులను ముందుకు నిలబెట్టండి. వాళ్లను డబ్బు లేకపోయినా ఫర్వాలేదు. సమస్యలపై నిలబడే సత్తా ఉండే నాయకులను నిలబెట్టండి. మీరు నాయకత్వం పెంచుకోకపోతే కొద్దిమంది వ్యక్తుల సమూహానికి లొంగాల్సి ఉంటుంది.

**బొత్స పరిస్థితే అలా ఉంటే మీ పరిస్థితి ఏంటి?**

రాష్ట్రంలో ఒక మంత్రితో పాటు ఐదుగురు ఎమ్మెల్యేలు తూర్పుకాపుల తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏ ఒక్కరు కూడా మీ సమస్యను పరిష్కరించే పరిస్థితి లేదు. మంత్రి అయిన బొత్స సత్యనారాయణ కూడా మీ సమస్యలను అధినాయకత్వానికి చెప్పడం తప్ప చేసేది. ఏమీ లేదు. ఆయన పరిస్థితే అలా ఉంటే ఇక మీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోండి. వచ్చే పార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూసుకోండి. మీ సమస్యల పరిష్కారానికి జనసేన నిలబడుతుందని మనస్ఫూర్తిగా నమ్మితే జనసేన పార్టీకి ఓటు వేయండి. తెలంగాణలో పర్యటించినప్పుడు బీసీ జాబితా నుంచి తొలగించిన 26 కులాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను.

**ఆయన కోడి కత్తి డ్రామా ఆడుతుంటే...**

నేను శ్రీకాకుళంలో పర్యటించలేదని, ఉద్దానం సమస్య గురించి తెలీదు అన్నట్లు ముఖ్యమంత్రి అజ్ఞానంతో మాట్లాడుతున్నారు. ఆయన కేడి కత్తి డ్రామాలు ఆడుతున్నప్పుడు నేను ఉద్ధానంలో తిరుగుతున్నాను. ఆయనకు తెలియకపోతే తెలుసుకొని మాట్లాడాలి. ఉద్దానం సమస్యను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేశాను. ఆయనకు నిజంగా కిడ్నీ బాధితుల పట్ల ప్రేమ ఉంటే... ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలి. నేను వాళ్లలా తేనె పూసిన కత్తిని కాదు. తియ్యని అబద్ధాలు చెప్పి మిమ్మల్ని మోసం చేయను. ఒక్క సినిమాను ఆపడానికి వాళ్లు యంత్రాంగాన్ని అంతా ఉపయోగించినప్పుడు.. తూర్పు కాపులకు ఓబీసీ సర్టిఫికేట్ ఇవ్వడానికి మనం ఎందుకు యంత్రాగాన్ని వాడకూడదు.. అధికారాన్ని వాళ్లు దుర్వినియోగం చేస్తే... మేము సద్వినియోగం చేస్తాం. తూర్పు కాపుల సమస్యల పరిష్కారానికి అండగా నిలబడతాం. వాళ్ల హక్కుల కోసం దేహీ అనే పరిస్థితి నుంచి సాదించుకునే స్థితికి తీసుకెళ్లామ"ని హామీ ఇచ్చారు.

# వితండం... బూతుల పంచాంగమే వైసీపీకి తెలుసు!

(మొదటిపేజీ తరువాయి)

వంటివి క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదు. బటన్లు నొక్కుతూ అద్భుతం చేస్తున్నాను అంటున్న ఈ ముఖ్యమంత్రి ఆగిపోయిన పింఛన్లు, రేషన్ కార్డుల విషయంలో ఏం సమాధానం చెబుతారు..? జగనన్న ఇళ్లలో అంతులేని అవినీతి జరిగింది. దీనిపై జనసేన పార్టీ చేపట్టిన సోషల్ ఆడిట్ లో విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయి. కచ్చితంగా దానిని ప్రజల ముందుపెడతాం.

**బెదిరింపులే లక్ష్యం**

ఇటీవల పవన్ కళ్యాణ్ పర్యటించిన గుంకలాంలోని జగనన్న కాలనీలో లబ్దిదారులను ఇల్లు కట్టుకోవాలని సతాయిస్తున్నారు. ఇల్లు నిర్మించుకోకపోతే పట్టాలు లాక్కుంటామని బెదిరిస్తున్నారు. కనీసం ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఇల్లు కట్టుకోవాలి అంటే పేదలు ఎలా కట్టుకుంటారు..? రోజువారీ కూలీలు ఇప్పుడు అర్జంటుగా అప్పులు చేసి ఇల్లు కట్టుకుంటే వారి పరిస్థితి ఏమిటి..? ఈ ప్రభుత్వం. ప్రజలను బెదిరింపులకు గురిచేసి పాలన సాగించాలని భావిస్తోంది. క్షేత్రస్థాయిలో జనసైనికులు జగనన్న ఇళ్లలో జరుగుతున్న అవినీతిపై పోరాడుతున్నారు. ఆ ఇళ్లలో అవినీతిని ప్రజలకు తెలియచెప్తాం.

**ఒకే కుటుంబం వనరులు దోచుకుంటోంది**

విజయనగరం జిల్లాలో ఒకే కుటుంబం ఇక్కడ ఉన్న అపార సహజ వనరులను దోచుకుంటోంది. ఇష్టానుసారం మైనింగ్ చేస్తూ, అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతూ విజయనగరం జిల్లాను కొల్లగొడుతున్నారు. జాతికి చెందాల్సిన సహజ వనరులను జేబులో వేసుకుంటున్నారు. మత్స్యకార గ్రామాల్లో గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. వలసలు నిరోధించే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. జెట్టీలు, చిన్న పీపింగ్ హార్బర్లు నిర్మిస్తే మత్స్యకారులకు ఎంతో ఉపయోగం. అలాంటిది ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఇస్తున్న మత్స్యకార భరోసా సైతం అర్హులకు అందడం లేదు. మత్స్యకారుల సమస్యలను పూర్తిగా ఈ ప్రభుత్వం గాలికి వదిలేసింది.

**ప్రాజెక్టులను పట్టించుకోలేదు**

ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబందించిన మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా కీలకం. వాటికి చాలా చిన్న మొత్తంలో డబ్బు ఖర్చుపెట్టినా అవి పూర్తి అయ్యేవి. వాటి మీద ఈ ప్రభుత్వం కనీస దృష్టి పెట్టలేదు. అడిగితే కేసులు పెడుతున్నారు.. బెదిరిస్తున్నారు. విజయనగరం జిల్లాలో భయంకరమైన వాతావరణం ఉంది. చిన్నచిన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు సైతం ఎవరో కొందరు ఫోన్ చేస్తే ఇచ్చే విదంగా తయారయ్యాయి. ఇక్కడ యువతలో నిస్పృహ, అందోళన స్పష్టంగా కనిపిస్తున్నాయి. తాడిపూడి రిజర్వాయర్ పర్యాటకం మీద సుమారు 300 మంది బతికి అవకాశం ఉంది. దానిని పూర్తిగా నిలుపుదల చేశారు. ఎక్కడో కృష్ణా నదిలో పడవ ప్రమాదం జరిగితే ఇక్కడ పర్యాటకం నిలిపివేయడం దారుణం. వ్యవస్థలో ఎక్కడైనా పొరపాటు జరిగితే దానిని సరిదిద్దే ప్రయత్నం ఈ ముఖ్యమంత్రి చేయరు. ఆ పొరపాటును మరింత పెద్దది చేసి ఎదుటివారిపై వ్యక్తిగత విమర్శలకు దిగడం మాత్రమే ఈ ముఖ్యమంత్రికి తెలుసు, కొండలు, గుట్టల్ని ఇప్పటికే మింగేశారు. చెరువులను సైతం: ఆక్రమిస్తున్నారు. వాళ్ల వ్యాపారాలకు, వాళ్ల మాల్స్ పార్కింగ్ కోసం విజయనగరంలో చెరువును ఆక్రమించిన ఘటన నా దృష్టికి తీసుకువచ్చారు. ఇదే పరిస్థితి కొనసాగితే విజయనగరం జిల్లా పూర్తి ఊబిలో కూరుకుపోతుంది.

**ప్రతి సమస్య బయటకు తీసేలా వాట్సాప్ గ్రూప్**

జనసేన పార్టీ ప్రతి ప్రజా సమస్యను బయటపెట్టాలని భావిస్తోంది. ప్రజా సమస్యలపై పోరాటం కోసం పటిష్టమైన ప్రణాళిక రూపొందిస్తాం. ప్రతి నియోజకవర్గం పరిధిలో ఒక ప్రత్యేకమైన వాట్సాప్ గ్రూప్ ను ప్రారంభించి నియోజకవర్గంలోని కీలకమైన సమస్యలు గుర్తించేలా కార్యాచరణ తయారు చేస్తాం, బిడ్డల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేసి జనసేన నాయకత్వాన్ని తయారు చేయడమే ముందున్న లక్ష్యం.. జనసైనికులు ప్రజా పోరాటాల్లో ఎక్కడా భయపడాల్సిన అవసరం లేదు. పార్టీ న్యాయ విభాగం అండగా నిలబడుతుంది. ఎన్నికల పొత్తులు, ఎన్నికల వ్యూహాల గురించి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకుంటారు. వైసీపీ విముక్త ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరు పోరాడాల్సిన అవసరం కనిపిస్తోంది. జనసేన పార్టీకి పదవులు కన్నా రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యం" అన్నారు. సమావేశంలో పార్టీ పీఏసీ సభ్యులు ముత్తా శశిధర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని, జనసేన నాయకులు వంపూరు గంగులయ్య, ఎ.దుర్గా ప్రశాంతి, బోడపాటి శివదర్, గిరడా అప్పలస్వామి, లోకం మాధవి, ఆదాడ మోహన్ రావు, వబ్బిన సత్యనారాయణ పాల్గొన్నారు.

**అంబేద్కర్ చూపిన బాటలో జనసేన ప్రయాణం**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి మనోహర్ శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయుడు అంటేద్కర్ చూపిన బాటలో, ఆయన సాధన కోసం జనసేన పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా మనోహర్ అన్నారు. జనసేన పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి మహనీయుడి సేవలను స్మరించారు.

## ఘనంగా ప్రారంభమైన పవనన్న ప్రజాబాట



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 193వ రోజున 43వ డివిజన్లో ఘనంగా ప్రారంభమైంది. స్థానిక డివిజన్ నాయకులు షేక్ బాబు నేతృత్వంలో కేతంరెడ్డిని పూలమాల, శాలువతో ఘనంగా సత్కరించిన అనంతరం కోటమిట్టలోని షాదిమంజిల్ ప్రాంతంలో కార్యక్రమం జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికి నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 28 డివిజన్లకు గాను 11 డివిజన్లలో విజయవంతంగా పూర్తైన పవనన్న ప్రజాబాట నేడు 43వ డివిజన్ లో ఘనంగా ప్రారంభమవ్వడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక ముస్లిం సోదరుల అపూర్వ ఆదరణతో ఉత్సాహంగా 42వ డివిజన్లో కార్యక్రమం సాగిందని, ఇప్పుడు 43వ డివిజన్లో సైతం వారి సమస్యలను అధ్యయనం చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు మైనార్టీలకు ఇచ్చిన హామీల విషయంలో ఎలా మోసం చేసిందో వివరిస్తూ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అయితే కలిగే లాభాలను ప్రతి ఇంటికీ తెలియజేస్తున్నామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విస్తృతంగా "ఇంటింటా జనసేన"

**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో "ఇంటింటా జనసేన" కార్యక్రమం ద్వారా అనంతపురం నియోజకవర్గంలో 14వ డివిజన్ కమలానగర్ నందు క్రియాశీలక సభ్యులను కలిసి వారి ఇంటికి వెళ్లి క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేస్తూ, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో, ఆ ఆశయాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేనపార్టీ ఆవశ్యకతను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, మెరుగు శ్రీనివాస్, నగర్ మంజునాథ్, వెంకటాద్రి నాయక్, నారాయణ నాయక్, చక్రి, హేమంత్, హేమంత్ నాయక్, పురుషోత్తం నాయక్, వెంకట్, కృష్ణ, పోతురాజుల అశోక్, పబ్బిశెట్టి మంజునాథ్, ప్రవీణ్ కుమార్, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటింటికి జనసేన మాటలు జనసేన సిద్ధాంతాలు

**అరకు (జనస్వరం) :** అరకు నియోజకవర్గ కేంద్రం పరిధిలో గల పెద్దల బుడు పంచాయితీ గంజాయిగూడ గ్రామంలో జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ సాయిబాబా దురియ, అల్లంగి రామకృష్ణ, కిలో రాజభారత్, ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. అనంతరం ఈ సందర్భంగా జనసేన పార్టీ మాజీ ఎంపిటిసి సాయిబాబా మాట్లాడుతూ జనసేన మాటలు, జనసేన సిద్ధాంతాలు గిరిజనులను క్లుప్తంగా వివరించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని తెలిపారు. కావున రానున్న రోజుల్లో జనసేన పార్టీని మీరు ప్రతి ఒక్కరు ఆదరించాలని, 2024 సంవత్సరములో గౌరవనీయులు పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రౌడీ ముఠాలకు కేరాఫ్ జగన్ రెడ్డే : జనసేన నాయకులు నున్న జానకి రామ్ ధ్వజం

**ప్రకాశం (జనస్వరం) :** నరసాపురంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డీ జనసేన పార్టీ నీ రౌడీ సేన అని అనడం మీద ధ్వజమెత్తిన కొత్తపట్నం మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్న జానకిరామ్. ఈ సందర్భంగా జానకి రామ్ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి పాదయాత్రలో అన్ని వర్గాలకు దొంగ హామీలు ఇచ్చి ఈ రోజున నట్టేట ముంచిన ఏకైక వ్యక్తి జగన్ రెడ్డి అని, ఈ జగన్ రెడ్డి పాలన లో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని అన్నారు. ఇటువంటి తరుణంలో ప్రజలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వైపు చూస్తున్నారని, ఈరోజు రాష్ట్రంలో ఏ



సమస్య ఉన్న పవన్ కళ్యాణ్ దగ్గరికి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి బాధలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఇది చూస్తున్న ఈ జగన్ రెడ్డీ వచ్చే ఎన్నికల్లో ఎక్కడ ప్రజలు తన ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలుపుతారని భయమేసి, అభద్రతభావంలో అసలు ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదని, ఎక్కడికక్కడ ప్రజా సమస్యల మీద పోరాడుతున్న జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళల మీద అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే పనిగా పెట్టుకున్నాడని అన్నారు. రాను రాను తన నీడను కూడా నమ్మే పరిస్థితుల్లో ఈ జగన్ రెడ్డి లేడని, నిద్రపోయేటప్పుడు కూడా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని తలుచుకొని భయపడే స్థితిలో ఈ జగన్ రెడ్డి ఉన్నాడని, అసలు రాష్ట్రంలో దొంగలు ముఠా రౌడీ ముఠా లకు నాయకుడు ఈ జగన్ రెడ్డి అని, జీతాలు సరిగ్గా ఇవ్వలేని ఈ ముఖ్యమంత్రి, మూడు రాజధానులు కడతాను అంటాడు. ఈ జగన్ రెడ్డి తెప్పించుకున్న నివేదికల్లో జనసేన పార్టీ బలంగా తయారైంది అని విషయం తెలియగానే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద వ్యక్తిగత విమర్శలకు దిగటం మొదలుపెట్టారు. ఒకటే చెప్తున్నాం మీ పతనం ఆరంభం అయింది, రాబోయేది జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సారధ్యంలో ప్రజా ప్రభుత్వమే, తేల్చుకుందాం ప్రజాక్షేత్రంలో చూసుకుందామని అన్నారు.

# సయ్యద్ షా ఖాదరి, సయ్యద్ అలీ హుస్సేన్ షా కాదరి దర్గాలను అభివృద్ధి చేయండి

- 2016 పుష్కరాలు సందర్భంగా దర్గాను కొంతమేర తొలగించారు నాటి నుంచి నేటి వరకు పట్టించుకున్న ప్రభుత్వం లేదు.
- కొన్ని దేవాలయాలకు నామమాత్రంగా శంకుస్థాపన చేశారు దర్గా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు.
- ముస్లిం మైనార్టీలు అంటే అంత చిన్న చూపా?
- దర్గా అభివృద్ధి కోసం కేటాయించిన 65 లక్షలులో ఒక్క పైసా అయినా ఖర్చు చేశారా!
- భక్తులకు వసతి గదులు టాయిలెట్స్ కూడా లేవు.
- దర్గాల పరిరక్షణ కమిటీ పేరుతో దర్గా భూములను కబ్జా చేయాలని కాజా ప్రయత్నం చేస్తున్నారు.



**విజయవాడ, (జనస్వరం) :** అశోక స్తంభం బ్యారేజ్ వద్ద ఉన్న సయ్యద్ షా ఖాదరి మరియు సయ్యద్ అలీ హుస్సేన్ షా ఖాదరి దర్గాల ఉరుసు గంధం మహోత్సవమునకు అతిథిగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ హాజరయ్యారు. రెండు దర్గాలలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు. అనంతరం మీడియా మాట్లాడుతూ రెండు దర్గాల అభివృద్ధిని పూర్తిగా ప్రస్తుత వైసిపి ప్రభుత్వం విస్మరించిందని స్థానిక ఎమ్మెల్యే ముస్లిం మైనార్టీలు అంటే చిన్న చూపు వలనే ఈ దర్గాల అభివృద్ధిపై ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని పుష్కరాల సమయంలో తీసివేసిన దేవాలయాలకు శంకుస్థాపన మాత్రమే చేశారని దర్గాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన 65 లక్షల రూపాయల నిధులలో ఒక్క పైసా నేటి వరకు ఖర్చు చేయలేదని అదేవిధంగా రోడ్డు వాడిని లో భాగంగా 1000 గజాలు ఈ దర్గా కోల్పోయిందని అందుకు సంబంధించిన నష్టపరిహారం నేటి వరకు అందలేదని అదేవిధంగా దర్గా వద్ద ఏర్పాటుచేసిన ప్రకాష్ ఆర్ట్స్ డిజైన్ బోర్డుకు వచ్చిన లీవ్స్ అమౌంట్ కూడా వక్ఫ్బోర్డు వద్దనే ఉండిపోయాయని, రోడ్డుకి ఎనిమిది నుంచి పది అడుగుల లోతున ఈ రెండు దర్గాలు ఉండడం వలన నీరు లోపలికి చేరి భక్తులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుందని, డ్రైనేజ్ నీరు కూడా కెనాల్ లో కలవకుండా కొన్ని సమయాల్లో దర్గా లోపలికి వచ్చేస్తుందని ఇది దర్గా యొక్క పవిత్రతను దెబ్బ తీస్తుందని అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఈ దర్గాల అభివృద్ధిని పూర్తిగా విస్మరణించడం ఏమిటో అర్థం కావడం లేదని, కొంతమంది దర్గా అభివృద్ధి చెందకుండా అడ్డుపడుతున్నారని వారు దర్గా అభివృద్ధి కోసం కృషి చేయాలి గాని అడ్డుపడితే భగవంతుడు ఉపేక్షించడని అశోక స్తంభం వద్దనించే గుర్రాలు లోపలికి వచ్చి గంధం మహోత్సవం ప్రారంభం అయ్యేలా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వక్ఫ్ బోర్ఫ్ చెందిన నాయకులు కృషి చేయాలని, దర్గాల అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే వారిని అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు బ్లాక్మెయిలింగ్ చేస్తున్నారని, అదేవిధంగా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ కాజా దర్గాల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేస్తానని మాట్లాడ్డం చాలా హాస్యాస్పదంగా ఉందని, ఏనాడైనా దర్గాల అభివృద్ధి కోసం కృషి చేయిని కాజా పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేస్తున్నది కేవలం దర్గాలు మసీదులకు చెందిన విలువైన ఆస్తులను కబ్జా చేసేందుకే ఈ పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేస్తున్నారని ఈ రెండు దర్గాల అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ఎంపీ కేశినేని శ్రీనివాస్ ఎమ్మెల్సీ రోహల్లాలు కృషి చేయాలని లేని పక్షంలో దర్గాని ఏవిధంగా అభివృద్ధి చేయాలో అందుకు తప్పక కృషి చేస్తామని మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీలా కరుణాకర్, సింగినంశెట్టి. రాము గుప్తా, పొట్నూరి . శ్రీనివాసరావు, ఏలూరు. సాయి శరత్, ఆకుల రవిశంకర్, విజయవాడ నగర సహాయ కార్యదర్శి గను శంకర్ నగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్ నాయకులు దారా. రాము, రామకృష్ణ, షేక్ పండు, బావిశెట్టి శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీని రౌడీ సేన అని సీఎం జగన్ అంటుంటే

## దెయ్యాలే వేదాలు వల్లించినట్లు ఉంది

**నెల్లూరు (జనస్వరం) :** సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 189వ రోజున 42వ డివిజన్ కోటమిట్ట పార్క్ వీధి ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో విపరీతమైన అరాచకాలు, ఆగడాలు చేస్తున్న రాజకీయ పార్టీ ఏదైనా ఉందా అంటే అది వైసీపీ మాత్రమే అని, ప్రజల స్వేచ్ఛను హరించేలా అధికారంలో ఉన్న ఈ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు, విధ్వంసాలు మితిమీరి పోయి ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కాలరాసిన పార్టీ, పోలీసులు, బ్యూరోక్రాట్ల మితిమీరిన పోకడలతో రాష్ట్ర పరిపాలనను నడుపుతూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అపహాస్యం చేసిన పార్టీ వైసీపీ అని దుయ్యబట్టారు. అటువంటి వైసీపీ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి గారు నేడు జనసేన పార్టీని రౌడీ సేన అంటూ అభివర్ణించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి సమస్యపై ప్రజలకు అండగా నిలబడుతూ ధీటుగా పోరాడుతున్న పవనన్నని చూస్తుంటే జగనన్నలో భయం మొదలైందని, ఆ అభద్రతాభావంలో నుండి పుట్టుకొచ్చిన పదాలే ఆయన నోటి నుండి వెలువడ్డాయని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. రానున్న ఎన్నికలు ఎప్పుడు జరిగినా, రాష్ట్రంలో పరిణామాలు ఎలా ఉన్నా, ప్రజలందరి ఆశీస్సులతో కాబోయే ముఖ్యమంత్రి పవనన్నే అని కేతంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# నూజివీడు నుండి ఏలూరు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

### జనసేన నాయకులు పాశం నాగబాబు డిమాండ్

**నూజివీడు (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నూజివీడు నుండి ఏలూరుకి వెళ్ళే రహదారి గుంతలు గుంతలుగా ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందులు, ప్రమాదాలు గురికావడం జరుగుతున్నాయి అని జనసేన పార్టీ నూజివీడు నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు నూజివీడు-ఏలూరు ప్రధాన రహదారిలో గల ముసునూరు-ఏలూరు వెళ్ళే గోపవరం రోడ్డు జంక్షన్ వద్ద కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రహదారులు మృత్యు ద్వారాలను తలపిస్తున్నాయని నూతన జిల్లాలు ఏర్పాటు చేయడం కాదు రోడ్లు నిర్మాణం కూడా చేయాలని అలానే జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాటుకు స్థలం ఇచ్చారనే కక్షతో రోడ్లు విస్తరణ పేరుతో వైసిపి ప్రభుత్వం ఇప్పటం గ్రామంలోని ఇళ్లను కూల్చివేయడం కాదు ఇలాంటి ప్రాణాలకు భద్రత లేని రోడ్లు రాష్ట్రంలో చాలా ఉన్నాయి ముందు వాటిని బాగుచేయలని,అలానే నూజివీడు



ఎమ్మెల్యే కనీసం నోరు తెరిచి ఏలూరు జిల్లా ప్రధాన కేంద్రంకి వెళ్ళే రోడ్లు అంతా గుంతలమయం కావడంతో ప్రజలు రోడ్డు ప్రయాణం చేయడానికి భయాందళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వము తక్షణమే స్పందించి నూతన రహదారులు విస్తరణ చేసి ప్రజలకు ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో నిరసనలు మరింత ఉదృతం చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మం డల ఉపాధ్యక్షుడు బొట్ల నాగేంద్ర, చేబత్తిన విజయ్, వేట త్రినాథ్, గోపీకృష్ణ, గోవర్ధన్, సిహెచ్ సోమరాజు, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# టి.సుండుపల్లె యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్కు వినతి అందించిన జనసేన నాయకులు

**రాజంపేట (జనస్వరం) :** అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ తమ్మిమ్ అన్ శరీకి జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ ప్రజా సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు. ఆమె సానుకూలంగా స్పందిస్తూ.. అలానే ఒక సారి విసిట్ కూడా చేస్తాము అని స్పందించారు. ఆమెకు జనసేనపార్టీ తరపున రామశ్రీనివాస్ అభినందించారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా మరియు టి.సుండుపల్లె మండల పరిదిలో ఈ క్రింద కనపరచిన రోడ్లు చాలా అద్వాన్నంగా వున్నాయి దీని వలన వాహనదారులు అనేక ఇబ్బందులు పడటమే కాకుండా అనేక ప్రమాదాలు కూడా జరుగుచున్నవి దీని వలన ప్రాణనష్టం కూడా జరిగే అవకాశం కలదు.



1) టి.సుండుపల్లె నుండి రాయవరం పోవు రహదారిలో బౌరవగట్ట సమీపమున పెట్రోల్ బంక్వద్ద వర్షానికి నీళ్ళు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. ఈ దారిగుండా ఏ వాహనము పోవాలన్నా చాలా ఇబ్బందులుపడుచున్నారు.

2) టి.సుండుపల్లె నుండి రాయవరం వరకు కూడా రోడ్డు చాలావరకు దెబ్బతిన్నది రోడ్లుంతా గుంతమయం అయిపోయినాయి దీనవలన వాహనదారులు అనేక ఇబ్బందులు పడుచున్నారు.

3) టి.సుండుపల్లె నుండి ఫించా పోవు దారిలో చెరుకు వాండ్లపల్లె సమీపాన నాగారపమ్మ గుడివద్ద అయ్యవారి చెర్వుకు సంబందించిన వంతెన దెబ్బతిని రోడ్డు పూర్తిగా కొట్టుకొనిపోయి రోడ్డుపైన గుంతలు ఏర్పడి వాహనదారులకు చాలా ఇబ్బందులు కలుగుచున్నది అంతేకాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం కూడా వున్నది.

4) బెస్తపల్లె నాగారపమ్మ గుడి ఆర్చినుండి ఈడిగపల్లె మీదుగా కొత్తపల్లె వరకు రోడ్డు నిర్మాణ పనులు మద్యలో నిలిపివేయడం వలన రోడ్డుపైన వున్న కంకర రాళ్ళు వలన వాహనదారులు ప్రమాదాలకు గురై అనేక ఇబ్బందులు పడుచున్నారు.

5) తిమ్మసముద్రం నుండి వయా బెస్తపల్లె మీదుగా ఫించాకు పోవు రహదారిలో ఓబులేసు గుట్టవద్ద చిట్టేడు వంతెన కొట్టుకొనిపోయినది అప్పుడు తాత్కాలికంగా మట్టితోలి రోడ్డును పునరుద్ధరించారు కానీ ఇటీవలన కురిసిన వర్షాలకు మట్టికొట్టుకొనిపోయి దారి అద్వాన్నంగా తయారైనది దీనవలన చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుచున్నారు.

6) రాయచోటి నుండి తిమ్మసముద్రము, ఫించా బస్సు సౌకర్యము ఇదివరలో వుండినది. 3 సంవత్సరముల క్రితం వంతెను కొట్టుకొనిపోయినందున సదరు బస్సును నిలిపివేసినారు. దీని వలన 12 గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యము లేక స్కూల్కు వెళ్ళే విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున బస్సును పునరుద్దరించాలని కోరుచున్నాము.

7) టి.సుండుపల్లె పంచాయతి అగ్రహారం నుంచి యేటిగడ్డ రాచపల్లె, పెద్ద బలిజపల్లె మీదుగా సామిసేనిగడ్డ హరిజనవాడ వరకు రోడ్డు గుంతలు ఏర్పడి వాహనదారులకు ప్రజలు అనేక ఇబ్బందులు పడుచున్నారు. సదరు రోడ్డు టెండర్లు జరిగి టెండర్ దక్కించుకొన్నవారు రోడ్డు వేయకుండా నిలుపుదల చేసియున్నారు.

పైన తెలిపిన విధంగా అన్నమయ్య జల్లా మొత్తం గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి దీని వలన స్కూలు పిల్లలు సకాలంలో స్కూళ్ళకు వెళ్ళలేక, పేషెంట్లు, వృద్ధులు, గర్భిణీలు సకాలంలో హస్పటల్కు పోలేక ఇలా అనేకమంది ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున తమరు వెంటనే ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకొని యుద్ధప్రాతిపదికన సమస్యలను పరిష్కరించవలసినదిగా కోరుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి అసంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జ్ షేక్ హసన్ భాష, జిల్లా కార్యక్రమాల సభ్యుడు షేక్ రియాజ్, జిల్లా జనసేన దూదేకుల సంగం అధ్యక్షుడు మస్తాన్, రాయచోటి యువనాయకులు నవీన్ రాయల్, మదన్ కుమార్, మైనారిటీ నాయకులు రషీద్ మౌలానా, జనసైనికులు అరిఫ్, మహ్మద్ కైఫ్, ముశ్రీఫ్, మహ్మద్ ఫుజేర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణీ



**కర్నాటక (జనస్వరం) :** కర్ణాటకలో 67వ కన్నడ రాజ్య దినోత్సవం సందర్భంగా చిక్బల్లాపూర్ జిల్లా, సిడ్లగట్ట తాలూకాలో అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో కన్నడ రాజోత్సవం సందర్భంగా 1000 మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, చిక్కబళ్లాపుర జిల్లా అధ్యక్షులు అప్పల హరీష్ షడ్లగట్ట, తాలూకు అధ్యక్షులు బుజ్జి నాయక్ చింతామణి, తాలూకు అధ్యక్షులు గజేంద్ర నాయక్, కోలార జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ రాజ్యసమితి గౌరవ అధ్యక్షులు మంజునా,థ్ రాజ్యసమితి గని, అఖిల కర్ణాటక చిరంజీవి యువత షీట్ల గౌరవాధ్యక్షులు దినేష్ బాబు, శ్రీనివాస్, చౌడు సంద్ర పాల్గొన్నారు. అతిథులకు పవన్ కళ్యాణ్ ఫొటో ఫ్రేములను అందించారు.

## టెక్కలిలో జనంతో జనసేన కార్యక్రమం



**టెక్కలి (జనస్వరం) :** టెక్కలిని యోజకవర్గం జనసేన పార్టీ నాయకులు సుధీర్ మేడబోయిన, కోటేష్ పల్లి అధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకువెళ్తూ పార్టీ బలోపేతానికి జనంతో జనసేన అనే కార్యక్రమాన్ని 3 రోజు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం, కోటబొమ్మాళి మండలంలో కన్నేవలస పంచాయతీలో ప్రతి గడపకి వెళ్తు, పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో వివరించండం జరిగింది. ఈసారి ఎన్నికల్లో జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ పై ఓటు వేసి పవన్ కళ్యాణ్ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. జనంతోబిజనసేన కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ నాయకులు చందు పిల్లల, రమేష్ ఇలపండ, ఉదయ్ పట్నాయక్, శ్రీను పట్నాయక్, ప్రసాద్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కాలువ నిర్మాణం చేయకపోవడంతో నీట మునుగుతున్నాం - పవనన్న ప్రజాబాటలో జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద వాపోయిన ప్రజలు



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 190వ రోజున 42వ డివిజన్ కోటమిట్ట కాలువ వీధి ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద ఈ ప్రాంతంలో కాలువ వెంబడి ఇళ్ళ నిర్మాణాలు కల్గిన ప్రజలు తమ ఆవేదన చెప్పుకుని వాపోయారు. ఇక్కడ నూతన కాలువ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, కానీ నేటికీ నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల మరియు పాత కాలువని పూడికతీత తీయించకపోవడం వల్ల చిన్నపాటి వర్షానికి కూడా తమ ఇళ్ళు నీట మునిగి బయటకు కదలలేక నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన చెందారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కి, స్థానిక వైసీపీ నాయకులకు తమ బాధని ఎన్నిసార్లు చెప్పుకున్నా పరిష్కారం లభించట్లేదని అన్నారు. వారి సమస్యను సావధానంగా విన్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఈ సమస్యని సంబంధిత అధికారుల దృష్టికి స్థానిక జనసేన నాయకులు తీసుకెళ్తారని, వారు పరిష్కరించని పక్షంలో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలవబోయేది తామేనని, దగ్గరుండి ఈ సమస్యని పరిష్కరిస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలకు, ఐటిఐకు ప్రభుత్వం నిధులు, స్థలం కేటాయించాలి




**పెందుర్తి, (జనస్వరం) :** నియోజకవర్గం విశాఖ పట్నం జిల్లాలో 2018 సంవత్సరంలో గవర్నమెంట్ ఐటిఐ, 2019 సంవత్సరంలో ప్రభుత్వ బాలురు గురుకుల పాఠశాలను నరవ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇప్పటివరకు ఎటువంటి కట్టడాలు జరపకుండా అద్దె బిల్డింగుల్లోను, ఇతర ప్రదేశాల్లో ఈ విద్యాసంస్థలును నడపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ జనసేన పార్టీ నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక నాయకులు జనార్ధన శ్రీకాంత్ వబ్బిన మాట్లాడుతూ ఈ యొక్క గ్రామంలో రెండు ప్రభుత్వ విద్యా సంస్థలు మంజూరు చేసినప్పటికి స్థానిక ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధి లోపించి, అలసత్వం వహించడం వలన ఈ రెండు విద్యాసంస్థలుకు సరైన ప్రభుత్వ బిల్డింగులు లేకపోవడం వలన, బిల్డింగ్ నిర్మాణానికి సరైన ప్రభుత్వ స్థలాన్ని చూపించకపోవడం వలన ఈరోజు రెండు విద్యాసంస్థలు వేరే ప్రదేశానికి మార్చడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటాయని ఇది ఈ గ్రామ అభివృద్ధికి చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. వివరాల్లోకి వెళ్తే 2019 ఫిబ్రవరి నెలలో బాలురు గురుకుల పాఠశాల 480 మంది విద్యార్థులతో 5 తరగతి నుంచి 10 తరగతి వరకు కానీ ఇప్పుడు ఇది అద్దె బిల్డింగ్ లో నెలకు సుమారు 2 లక్షల 50 వేలు అద్దె చెల్లించి విద్యార్థులకు అరకొర సదుపాయాలతో ఒక ప్రైవేట్ బిల్డింగ్లో ఉండడం వలన ప్రభుత్వం 360 మంది విద్యార్థులకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగిందని అన్నారు. దీనికి పూర్వం 10 ఎకరాల ప్రదేశంలో బీసీ వెల్ఫేర్ ఫండ్స్ ద్వారా సుమారు 40 లక్షలు గ్రాండ్ అయ్యాయని, ఈ యొక్క విద్యాసంస్థకు సరైన స్థలాన్ని కేటాయించండి అని చెప్పి ఆర్డిఓ ఎమ్మార్వోకి ఫైల్ పంపించడం, అప్పటి ఎమ్మార్వో , స్థానిక ప్రజాప్రతినిధి ఎమ్మెల్యే అలసత్వం వలన ఇప్పటివరకు బిల్డింగ్ నిర్మాణానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. రెండవది 2018 సంవత్సరంలో 5 ట్రేడ్లతో సుమారు 224 మంది విద్యార్థులతో సెంట్రల్ గవర్నమెంట్ %ఙ+ుజ% నిధులతో లెఫ్ట్ వింగ్ విధానంతో నక్సలిజం పిల్లలకు స్కిల్ ఇండియా ద్వారా నైపుణ్యం కోసం గవర్నమెంట్ ఐటిఐ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో సుమారు 5 ఎకరాల ప్రదేశంలో నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రయత్నించినప్పటికీ కొన్ని కారణాలవలన ఆ నిర్మాణ పనులు ఆగిపోవడం వలన ఇప్పుడు ఈ ఐటిఐ కంచరపాలెం లో ప్రభుత్వ ఐటిఐ బిల్డింగ్ లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

స్థానిక ప్రజాప్రతినిధులు లోపం వలన ఈ ఐటిఐ హుకుంపేట్ మండలానికి బదిలీ చేయడం, మరలా పాడేరు జిల్లాకి కూడా బదిలీ చేయడానికి అధికారులు అనుకూలంగా ఉన్నారని, ఈరోజు ఈ రెండు విద్యాసంస్థలు కూడా నరవ గ్రామం నుండి వేరే గ్రామానికి బదిలీ చేయ డాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నానము, దీనికి ముఖ్య కారణం స్థానిక ప్రజా ప్రతినిధిలు కారణమని జనసేన పార్టీ భావిస్తుందని, ఇప్పటి కైనా ఎమ్మెల్యే అదీప రాజు, అనకాపల్లి ఎంపీ సత్య వతి, 88 వార్డ్ కార్పొరేటర్ మల్లు ముత్యాల నాయు డు ఈ రెండు విద్యాసంస్థలు నరవ గ్రామంలో వెలిసేలాగా చొరవ తీసుకోవాలని జనసేన పార్టీ ద్వారా కోరుకుంటున్నాం, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి, మా జనసేన పార్టీ నాయ కులతో చర్చించి ప్రణాళిక రచించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వచ్చేలాగా రాబోయే రోజుల్లో కార్య చరణ జరుపుతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొడ్డు నాయుడు, చిన్న, అశోక్, చలం, శ్రీను, శ్యామ్, తేజ, శివ, జనసైనికులు, ప్రజలు పాల్గొన్నారు.

## శృంగవరపుకోటలో టీమ్ పిడికిలి పోస్టర్లు విడుదల



**శృంగవరపుకోట (జనస్వరం) :** నియోజకవర్గం కొత్త వలస మండలంలో కొత్తవలస మేజర్ పంచాయతీలో గల గ్రామాల్లో టీం పిడికిలి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. జనసేన పార్టీ శృంగవరపుకోట నియోజకవర్గ నాయకులు వబ్బిన సత్యనారాయణ (సత్తిబాబు) ఆవిష్కరణ చేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ ఎవరిని పల్లకిలో మోయడానికి కాదు మేమున్నది. అధికారం కోసం అంధకారంలో ఉన్న ప్రజల జీవితాల్లో వెలుగు నింపడం కోసం జనసేన పార్టీ ఉన్నది. పవన్ కళ్యాణ్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికలలో అలాగే లోకల్ స్థానిక ఎన్నికల్లో తగ్గుకుంటూ వచ్చాం. అధికార ప్రతిపక్షాలపై ప్రజలుకు నమ్మకం లేక జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్కి ఒక ఛాన్స్ కల్పించాలంటూ రాష్ట్ర ప్రజలు కోరుకుంటు న్నారు. అలాగే శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న జనసేన పార్టీ కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు. గ్రామ స్థాయిలో ప్రజలు 2024 ఎన్నికలలో శృంగవరపుకోట నియోజకవర్గం లో జనసేన పార్టీ జెండా ఎగరడం ఖాయమని ప్రజలు భావిస్తున్నారు. ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఈ ఆవిష్కరణ అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు మల్లువలస శ్రీను, పిల్లా రామదుర్గ, గాలి అప్పారావు, గోకాడ సూర్య, నాగేంద్ర, నక్కరాజు సతీష్ పాల్గొవడం జరిగింది.

## విజయనగరంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం




**విజయనగరం (జనస్వరం) :** విజయనగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, జిల్లా నాయకులు ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా జనసేన కేంద్ర కార్యాలయం అయ్యన్నపేటలో ఓపెనింగ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈనెల 22వ తేది నుంచి జిల్లాలో పీఏసీ చీఫ్ నాదెండ్ల మనో హర్ పర్యటన కార్యకలాపాలు కొరకు చర్చలు జరిపారు.

# గాజువాకలో భారత్ జనసైనిక్స్ టీం ఏర్పాటు

**గాజువాక (జనస్వరం) :** గాజువాక నియోజకవర్గం యారాడలో "భారత్ జనసైనిక్స్" పేరును ఆవిష్కరించడం జరిగింది. గాజువాక జనసైనికులు ఒక టీం గా ఏర్పడి అన్ని వార్డు కార్యకర్తలను కలుపుకుంటూ జనసేన పార్టీ గెలుపు కోసం గాజువాకలో జనసేన జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయడం కోసం, ఇంటింటి ప్రచారం, ప్రజా సమస్యలు సేకరించడం, గాజు గ్లాసు గుర్తు జనాల్లోకి తీసుకెళ్ళడం, పవన్ కళ్యాణ్ చేస్తున్న సహాయాన్ని ప్రజలకు వివరించడం, పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి, మరియు ఓటు కోసం విజ్ఞప్తి చేయడం ద్వారాను ముందుకు నడవాలని ఒక ఏకాభిప్రాయంతో ఈ టీం ఏర్పాటు చేయడం జరిగింది. టీం సభ్యులు మాట్లాడుతూ భారత్ జనసైనిక్స్ టీం ఏ ఒక్కరి సొత్తు కాదు. ఇది జనసైనికులది. ఇందులో నాయకులు వుండరు. ఏ ఒక్కరూ దిశానిర్దేశం చేసే అవకాశం ఈ టీం ఇవ్వదు. వాట్సాప్ యుద్ధాలకు ప్రాధాన్యం ఇవ్వదు. పనిచేయాలనే తపన ఉన్నవారు ఈ టీం ద్వారా తమ ఆశయం ఆలోచనలు నెరవేర్చుకునే వేదిక ఈ భారత్ జనసైనిక్స్ టీం. గ్రౌండ్ వర్క్ లో నిత్యం ఉంటుంది. జనసేన పార్టీ పెద్దలను చిన్నలను గౌరవిస్తూ వార్డు కార్పొరేటర్ అభ్యర్థుల సహకారంతో పనిచేస్తుంది. ఈ టీం నిజమైన జనసేన కార్యకర్తలకు స్వాగతిస్తుంది. కొన్ని కొన్ని ఖచ్చితమైన తీర్మానాల ద్వారా టీం నడుస్తుంది. ఏమీ ఆశించకుండా జనసేన కోసం పని చేసే జనసైనికులకు ఆహ్వానిస్తుంది. మాటలు కాకుండా చేతలు ద్వారా చేసి చూపించాలని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, మరో పక్క సేవా కార్యక్రమాలు చేస్తూపోతుంది. నాయకుల గుర్తింపు కోసం పాకులాడకుండా గాజువాకలో జనసేన జెండా ఎగురవేయడమే టీం లక్ష్యంగా నడుస్తుందన్నారు. ఎమ్మెల్యే సీటు ఎవరికి ఇచ్చినా దానితో సంబంధం లేకుండా పార్టీ గెలుపే ముఖ్య ఉద్దేశంగా ముందుకు పోతుంది. నాయకులు ఇచ్చే గౌరవం కన్నా.. ఒక జనసైనికుడిగా నిత్యం తన భుజాలపై జనసేన జెండా మోయడం గొప్ప గౌరవంగా ఈ టీం భావిస్తుంది. అందరి సహకారంతో టీం నడుస్తుంది. ఎవ్వరైనా టీం లో చేరాలని వుంటే తెలియజేయవచ్చు అన్నారు.



# అరకు - పెద వాకపల్లి గ్రామస్తులంతా జనసేనపార్టీలోకి చేరికలు

**అరకు ( జనస్వరం ) :** చినవాకపల్లి ని ఆదర్శంగా తీసుకున్న పెద వాకపల్లి. అల్లూరిసీతారామారాజు జిల్లా జి.మాడుగుల మండలం నుర్మాతి పంచాయితి పెదవాకపల్లిలో మండల జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జనసేనపార్టీ చేరికలు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాడేరు జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా..వంపూరు గంగులయ్య హాజరయ్యారు. చిన వాకపల్లి గ్రామస్తులందరు గత ఏడాదిలో మూకుమ్మడిగా జనసేన పార్టీలో చేరడం పాఠకులకు తెలిసిందే. ఆ గ్రామస్తులకు ఆదర్శంగా తీసుకుని ఈరోజు పెద వాకపల్లి గ్రామస్తులందరు జనసేనపార్టీలోకి చేరారు. స్వయంగా వంపూరు గంగులయ్య గారు కండువాలు కప్పి గ్రామస్తులందరికి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు మహిళలు మాట్లాడుతూ గతంలో పాలించిన ఏ ప్రభుత్వాలు కూడా మాకు సహాయం చేయలేదని మా ఆత్మగౌరవాన్నీ కేవలం రాజకీయలబ్ధికోసమే ఉపయోగించుకున్న పార్టీలు చూసేసామని ఇప్పుడు పవన్ కళ్యాణ్ సారధ్యాన్ని నమ్ముతున్నామని, మన ప్రాంతంలో ఆదివాసీ హక్కులు, చట్టాలగురించి తెలిసిన నేతగా గంగులయ్యగారిని నమ్ముతున్నామని అందుకే పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డా.. వంపూరు గంగులయ్య మాట్లాడుతూ మీరందరు ఈ రోజు జనసేన పార్టీలోకి చేరడం ఎంతో సంతోషించాల్సిన విషయం గతంలో ఈ గ్రామంలో ఒక దురదృష్టకర సంఘటన జరిగిందని న్యాయం కోసం పోరాడిన వ్యక్తుల్లో



మేము కూడా ఒకరని ఆదివాసీ ఆత్మగౌరవానికి ఈ ప్రభుత్వాలు ఇచ్చే గౌరవము ఎలాంటిదో మీరు నేను ఈ భారతదేశం మొత్తం చూసిందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావించి రాజకీయలబ్దిని ఆశించడం వంటి నీతిలేని పనులు జనసేనపార్టీ చెయ్యదు మీ తరుపున ప్రశ్నించడానికి న్యాయం జరిగేలా మా వంతుగా ఎల్లవేళలా పోరాడుతము అనగారిన వర్గాల అభ్యున్నతి,ఆత్మగౌరవం ఈ ప్రభుత్వాలకు పట్టదు మీ అందరి ఆశీర్వాదాలు పలించి చట్టసభల్లో మేము అడుగుపెడితే మన అభివృద్ధి మన సమస్యలు,మనహక్కులు, చట్టాలు, మన సంస్కృతి మన ఆత్మగౌరవానికి భంగం కలిగే ఎటువంటి దుశ్చర్యలైన ఉపేక్షించేది లేదని మేము మాత్రం రాజకీయాలకు అతీతంగా పోరాడతామని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రశ్నించే తత్వం వాకపల్లి యువత తీసుకోవాలని చట్టసభల్లో మన ఆదివాసీల వైపు పోరాడే నాయకులకు అండగా ఉండాలని గతంలో ఎన్నో ఆదివాసీ పోరటాలు చేసిన నేతగా గంగులయ్యని గుర్తించి జనసేనపార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ రాజకీయ విలువలు నచ్చి జనసేనపార్టీ లోకి చేరమని కొర్ర భానుప్రసాద్ తన మాతృభాషలో పెద వాకపల్లి గ్రామస్తులకు తెలియజేసారు. సమావేశం అధ్యక్షత బాధ్యతలు చేపట్టిన జి.మాడుగుల మండల నాయకులు మసాడి భీమన్న మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ ప్రభంజనం చూపుతుందని అందుకు నిదర్శనమే ఈ రోజు ఏ గ్రామానికి అడుగుపెట్టిన ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు. మసాడి సింహాచలం మాట్లాడుతూ యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాల్సిందేనని అందుకు అధినేత పవన్ కళ్యాణ్ యువతకు దిశానిర్దేశం అనుక్షణం చేస్తూనే ఉన్నారన్నారు. టివీ రమణ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్నాయని ప్రజలు మార్పుకోరుకుంటున్నారని తెలిపారు. 2007 లో జరిగిన నాటి దురదృష్టకర సంఘటన తలుచుకుని మహిళలు అప్పట్లో 11 మంది వుండేవాళ్ళమని మా లో ఇద్దరు మహిళలు మానసిక వ్యధతో చనిపోయారని నాటి విషయాలు వంపురు గంగులయ్యతో చెప్పుకుంటు కన్నీరు మున్నీరౌతు పెద్దఎత్తున గ్రామస్తులు, యువత, మహిళలు జనసేనపార్టీ లో చేరి నాటి విషయాలు వినతిపత్రం రూపంలో గంగులయ్యకి అందించారు. ఈ కార్యక్రమానికి జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, కొర్ర భానుప్రసాద్, మసాడి సింహాచలం తల్లే త్రిమూర్తి తల్లే కృష్ణ, సోమన్న, నాగేశ్వరరావు, సూరిబాబు, పాడేరు మండల ఉపాధ్యక్షులు సీసాలి భూపాల్, అశోక్ కిల్లో, అశోక్ సాలేబు, సంతోష్ మజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుడు నిర్మించుకున్న లాడ్జిని కూల్చాలని అధికారులునోటీసు జారీ చేయడం సరికాదు

### సాయిబాబా దురియా

**అరకు (జనస్వరం) :** అరకు నియోజకవర్గ కేంద్రంలో సోమవారము ఉద్యోగ, వివిధ గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జనసేన పార్టీ మాజీ ఎంపిటిసి సాయిబాబా దురియా (ఆదివాసి సేన సంఘం రాష్ట్ర నాయకులు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతకాని ప్రభుత్వం రాజకీయ నాయకులు గిరిజన చట్టాలు హక్కులను కాపాడవలసిపోయి ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ గిరిజనులపై కక్ష పూరితంగా వ్యవహరిస్తూ గిరిజనుడు నిర్మించుకున్న లాడ్జిని కూల్చేయాలని ప్రభుత్వ సంబంధిత అధికారుల ద్వారా నోటీసు ఇప్పించడం ఇది ఎంతవరకు సబాబు అని ప్రభుత్వ రాజకీయ నాయకులు మీద ధ్వజమెత్తారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు పూర్తిగా అధికారం ఉంటుందని చట్టానికి వ్యతిరేకంగా షెడ్యూల్ ప్రాంతంలో మేడలు, మిద్దెలు, రిసార్ట్స్ లు మైదాన ప్రాంత వాసులు కడుతుంటే



చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వ, రాజకీయ సంబంధిత అధికారులు షెడ్యూల్ ప్రాంతంలో సంబంధం లేని వ్యక్తులను కొమ్ము కాస్తున్నారే ఇది సమంజసం కాదని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలు శ్రేయస్ కోసమే పనిచేస్తామని చెప్పే నాయకులు అధికారం వచ్చాక గిరిజనులను మోసపూరితమైన రాజకీయం వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే లాడ్జిని కూల్చాలని జారీ చేసిన నోటీసును వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# "రౌడీ సేన" అనడం చాలా నీచమైన హేయమైన చర్యగా ఖండించిన లాయర్ జయరాం రెడ్డి



**అనంతపురం, (జనస్వరం) :** జగన్మోహన్ రెడ్డి నరసాపురం సభలో జనసేన పార్టీని, జనసేన పార్టీ శ్రేణులను ఉద్దేశించి.. "రౌడీ సేన" అనడం చాలా నీచ మైన హేయమైన చర్య తీవ్రంగా ఖండిస్తున్నామని అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు లాయర్ కుంటి మద్ది జయరాం రెడ్డి అన్నారు. సైకోలకు, గూండాలకు, రౌడీలకు జనసేన పార్టీ "రౌడీ సేన" లాగా కనిపిస్తుంది. భారత దేశ చరిత్రలోనే నీతి నిజాయితీతో బాధ్యతాయుతంగా విలువలతో.. రాజకీ యం చేస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ మాత్రమే గుర్తించుకోండి. కౌలు రైతు లు నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యలు చేసుకుని చనిపోతే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కష్టపడి సంపాదించిన సొంత నిధులు వెచ్చించి ప్రతి కౌలు రైతు కుటుంబానికి లక్ష రూపాయలు ఇచ్చి జనసేన పార్టీ ఆదుకున్నందుకు? రౌడీ సేన అందామా? 30 లక్షల గృహాలు పేద ప్రజలకు నిర్మించి ఇస్తాము అని గొప్పలు చెప్పుకొని, ఘనమైన పబ్లిసిటీ చేసుకొని కనీసం నేటి వరకు లక్ష గృహాలు కూడా లబ్ధిదారులకు ఇవ్వలేదు. ఈ వాస్తవాలు ప్రజలకు తెలియజేసి నందుకు రౌడీ సేన అందామా? ప్రభుత్వ అధికారంలోకి వచ్చి నాటి నుంచి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్లన్నీ గుంతల మయం అయిపోయినాయి. గుంతలు పడిన రోడ్లకు మరమ్మత్తులు చేయకుండా కనీసం పిటికడు మట్టి కూడా రోడ్లోకి వేయకుండా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఆ వాస్తవాలు ప్రపంచానికి రాష్ట్ర ప్రజలకు తెలియజేసినందుకు రౌడీ సేన అందామా? రాష్ట్ర ప్రజలకు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయ, దీన, హీన పరిస్థితిలో ఉంటే.. వినడానికి నీకు తీరిక లేకుండా ఉన్నావు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యలు తెలు సుకొని ప్రభుత్వ దృష్టికి తెలియజేస్తుంటే అందుకు.. రౌడీ సేన అందామా? రాష్ట్ర ప్రభుత్వం ప్రజల బాగోగులు వినకుండా వారి సమస్యలు తీర్చకుండా.. ప్రజలు నిత్సాహాయిస్థితిలో విధి లేక జనసేన పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్న ందుకు.. రౌడీ సేన అందామా? మీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి రాష్ట్ర ప్రజల సంపదను వనరులు మీరు మీ నాయకులు అడ్డుగోలుగా దోచు కుంటున్నారు. అందుకు జనసేన పార్టీని రౌడీ సేన అందామా? మీ సొంత జిల్లాలో మీ వ్యక్తిగత స్వార్థ లాభ ప్రయోజనాల కోసం అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి సంవత్సర కాలం గడుస్తుంది నిర్వాసితులకు ఇంతవరకు మీరు సరైన వసతులు కల్పించలేదు. మీ సొంత నియోజకవర్గం పులివెందులలో నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చనిపోయిన ప్రతి కౌలు రైతు కుటుంబానికి లక్ష రూపాయలు ఇచ్చారు. అందుకు రౌడీ సేన అందామా? జగన్మోహన్ రెడ్డి మీరు కనీసం మీ సొంత జిల్లాకు న్యాయం చేయలేని నిస్సహాయ స్థితిలో మీరు ఉన్నందుకు%ా% జనసేన పార్టీ రౌడీ సేన అందామా? వైసిపి గుండాల ఆగడాలు భరించలేక రాష్ట్ర ప్రజలు బై.. బై.. బాబాయ్ (వివేక) జగన్ బాబు అంటున్నారు. జగన్మో హన్ రెడ్డి మీరు గాని.. మీ వైసీపీ నాయకులు గానీ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి గానీ, జనసేన పార్టీ శ్రేణులు గురించి గానీ తప్పుడు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నాం.. ఖబర్దార్ అంటూ తెలిపారు.

# వైకుంఠపురం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**కావలి (జనస్వరం) :** పేదలు నివసించే వైకుంఠపురం పట్ల పాలకులు, అధికారులు చిన్నచూపు, నిర్లక్ష్య ధోరణి, మొద్దు నిద్రను మేలు కొల్పేందుకు జనసేన జలదీక్ష చేస్తున్నాం చేస్తున్నామని జనసేన నాయకుడు సిద్దు తెలిపారు. పది సంవత్సరాలుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వైకుంఠపురం, పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీ, నార్త్ జంతాపేట వాసులు రైల్వే ట్రాక్ పై నడుస్తూ పడుతున్న బాధలు మీకు కానరావడం లేదా. ట్రాక్ దాటుతూ రైళ్ళు గుద్దుకుని వృద్దులు, దివ్యాంగులు గత పది సంవత్సరాలుగా 20 మందికి పైగా చనిపోయారు. ఇంకా ఎంతమంది చనిపోతే మీలో చలనం వస్తుందని ప్రశ్నిస్తున్నా. రైల్వే ట్రాక్ దాటలేక పట్టణంలోకి వచ్చేందుకు ఆటోల బాడుగలు కట్టలేక పేదలు ఎంతో అల్లాడుతున్నారు. నెలకు ఒక్కొక్క ఇంటికి సరాసరి 2వేల పైనే భారం పడుతుంది. ఈ భారం ఎవరు భరించాలి? మురికి నీరు పోయే తూములో బాట చూపించి ఏదో ఘనకార్యం చేసినట్లు చంకలు గుద్దుకుంటున్నారు. ఆ మురుగు నీళ్ళల్లో విద్యార్థులు, మహిళలు పడే బాధలు మీకు పట్టడం లేదన్నారు. అనపగుంటను పార్కుగా చేస్తామని ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ఏమయ్యింది. పిచ్చి మొక్కలు, నాచు, వ్యర్థాలతో అనపగుంట అధ్వానంగా ఉంటే మున్సిపల్ అధికారులు ఏమి చేశారు. వర్షాలు కురువక ముందే అనపగుంటలో పూడిక ఎందుకు తీయలేదు. ఈ రోజు అనపగుంట సర్వ రోగాల ఉత్పత్తి కేంద్రంగా మారింది. హానికర దోమలన్నీ ఇక్కడే పెరుగుతున్నాయి. చేపలు,. మామసం వ్యర్థాలతో ఇటుగా వెళ్ళే వారికి కుళ్ళు కంపు కొడుతోంది. ఈ గుంటలో నుంచి పారే నీళ్ళల్లో అందరూ నడిచి పోయే ఖర్మ దాపురించింది. రైల్వే అధికారులు వంతెన కింద పీడబ్ల్యూ ఐ యూనిట్, ఓహెచ్ఇ షెడ్డు నిర్మాణం చేసుకుని బ్రిడ్జి కింద రాకపోకలు నిషేదిస్తున్నారు. తూముకు ఎదురుగా బాట వేసుకోవాలని రైల్వే అధికారులు చెబుతున్నారు. ఈ బాట కూడా వేసుకోలేని దౌర్భాగ్య పరిస్థితి మన మున్సిపాలిటీకి ఉందా..? ఈ సమస్యను చూసేందుకు వచ్చిన మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి పాత బిల్డింగులు ఎక్కడన్నా పడేస్తే ఆ వేస్ట్ మెటీరియల్ తోలించి బాట వేస్తా అని చెప్పడం సిగ్గుచేటుగా అనిపించలేదా.? ఎక్కడైనా ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి ఎస్టిమేట్ వేయించి యుద్ధప్రాతిపదికన రోడ్డు వేస్తారు. అసలు పాత బిల్డింగుల మెటీరియల్ తోలడం ఏమిటి..? ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని ప్రశ్నిస్తూ కావలి పట్టణంలో మీకు తెలియకుండా చీమకూడా దూరడానికి లేదు. అసలు మున్సిపాలిటీలో ఏమి జరుగుతుందో తెలుసా, తెలియనట్లు నటిస్తున్నారా? వైకుంఠపురం వాసులు మిమ్మల్ని నమ్మి రెండు సార్లు భారీ మెజార్టీ ఓట్లు వేశారు. కానీ వారికి మీరు ఏమి న్యాయం చేస్తున్నారు. ఒక్క రోడన్నా బాగుందా..? కాలువలు ఉన్నాయా..? పాపం ఇక్కడ బాగా పనిచేసే మాజీ కౌన్సిలర్లు మాల్యాద్రి, పుల్లయ్య ఉన్నారు. రోడ్లు, కాలువలు కావాలని వారు బతిమాలుతున్నా ఎందుకు కనికరించం లేదయ్యా.. ఇప్పటికైనా వెంటనే ఎన్నికల ముందు ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు బ్రిడ్జి నిర్మాణం, అనపగుంటకు శాశ్వత పరిష్కారం, వైకుంఠపురంలో సదుపాయాలు కల్పించాలని జనసేన తరుపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతి స్వామి, పసుపులేటి సురేష్, తోట సాయి, మనోజ్ కుమార్, జోషి, రమేష్, విజయ్, విష్ణు, చక్రి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలో మన ఇల్లు - మన జనసేన



**సూళ్లూరుపేట (జనస్వరం) :** సూళ్లూరుపేట మండలం పరిసర ప్రాంతమైన ధామరాయి పంచాయితీలోని కొల్లపట్టు గ్రామంలో సుమారు 300 కుటుంబాలను జనసేన నాయకులు రోసనూరు సోమశేఖర్ నాయకత్వంలో స్థానిక జనసైనికుల ఆధ్వర్యంలో మన ఇల్లు - మన జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి కుటుంబాన్ని కలుస్తూ, స్థానిక సమస్యలన్నీ ప్రజలను నేరుగా అడిగి తెలుసుకుంటూ పాలనలో మార్పు తీసుకురావాలి అన్న దృక్పథంతో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి 2024 లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌బికళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేయవలసిందిగా గ్రామాల ప్రజలను కోరడం జరిగింది. ప్రతి కుటుంబం కూడా స్పందిస్తూ మమ్మల్ని ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోవట్లేదు, మమ్మల్ని ఓట్లకు వినియోగించుకుంటున్నారే కానీ మా సమస్యలు పరిష్కరించే నాయకులే లేరు అని నిరసన వ్యక్తపరిచారు. మాకు ముఖ్యంగా దశాబ్దాలుగా ఉన్న రోడ్డు సమస్యను నీటి సమస్యను పరిష్కరించవలసిందిగా జనసేన నాయకుడు సోమశేఖర్ కు విన్నవించారు. జనసేన ఖచ్చితంగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా అడుగులు వేస్తామని, అవసరమైతే వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అసమర్థతను ఎండగడుతూ 12 గ్రామాలకు వెళ్లే రోడ్డు కోసం బలమైన పోరాటం చేస్తాం అని సోమశేఖర్ హామీ ఇచ్చారు. మా గ్రామాలకు దశాబ్దాల కాలంలో అనేక పర్యాయాలు వచ్చిన ఏకైక నాయకుడు రోసనూరు సోమశేఖర్ మాత్రమే అని జనసైనికులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్, ముని రాజ, తిరుపాల్, కిరణ్, మహేష్, కిషోర్, వెంకటేష్, మురళి, గోపాల్, చంటి, రవి, అఖిల్, నాగార్జున, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. పవన్ అన్న రావాలి పాలన మారాలి అంటూ జన సైనికులు నినాదాలు చేశారు.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సాయం



**అనపర్తి (జనస్వరం) :** పెదపూడి మండలం మామిడాడ గ్రామంలో అంబేద్కర్ కాలనీ ఎస్సీ పేటలో అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 7నెల గర్భిణి స్త్రీ మరియు 70సం, వృద్ధురాలి, కుటుంబం ఒక చిన్న గుడిసెలో అగ్నిప్రమాదం లో చిక్కుకున్నారు. దురదృష్టవశాత్తు వృద్ధురాలు మరణించి పూర్తిగా మంటల్లో కాలిపోవడం జరిగింది. పూర్తిగా దగ్ధం అయిన ఇల్లు కట్టుబట్టలతో మాత్రమే మిగిలి వున్న ఆ కుటుంబానికి విషయం తెలుసుకున్న జనసైనికులు అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావుకు తెలియజేశారు. ఆయన ఆదేశాలు మేరకు వారిని పరామర్శించి అనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త రావాడ నాగు రూ. 10.000 ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మామిడాడ గ్రామ జనసేన అధ్యక్షుడు కళ్యాణ్ గారు అశోక్, సుంకర బుజ్జి, వడ్లమూరి గోవిందరాజులు, కొండబాబు, జన సైనికులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు రంగంలోకి దిగినా షేక్ మహబూబ్ మస్తాన్



**ఆత్మకూరు (జనస్వరం) :** నియోజకవర్గంలో ఆత్మకూరు నుండి సోమశిల వెళ్ళే ప్రధాన రోడ్డులో పాత దేవరాయపల్లి వద్ద గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు ప్రక్కన ఉన్న పొలాల ఉండే బంక మట్టి రోడ్డు మీదకు పేరు కోపోవడం జరుగుతోంది. దీని వలన ద్విచక్ర వాహనదారులు జారీ పడు తుండడం గమనించిన అనంత సాగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ పంచాయితీ అధికారులకు సమాచారం ఇచ్చి, ఆ బంక మన్నుని తీసేయాలని కోరారు. అధికారుల నుండి స్పందన రాకపోవడం తో రోడ్డు మీద పేరుకుపోయిన మట్టిని తొలగించడం జరిగింది. అదే విధంగా వర్ష కాలంలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా, రోడ్డు, భవనాలు సంబం ధించి అధికారులు కానీ, గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి జనసేన పార్టీ తరపున తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికం గా ఉండే జనసైనికులు కూడా రోడ్డు మీద మట్టిని తొలగించడం జరిగింది.

# అనంతపురం నగర జనసేన పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ

**అనంతపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న సంకల్పంతో అలాగే సమస్యల పరిష్కారానికి వేదికగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ స్థానికులతో సమస్యలు తెలుసుకుంటున్న అర్బన్ ఇంచార్జ్, జిల్లా అధ్యక్షులు టి.సి. వరుణ్. నగరంలోని స్థానిక 2వ డివిజన్లో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. స్థానిక ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు జనసేన నాయకుల వద్దకు వచ్చారు. ముఖ్యంగా రేషన్ కార్డులు పింఛన్ల తొలగింపు, అధిక విద్యుత్ చార్జీలు, మౌలిక వసతుల లేమి, ఉపాధి లేక నిర్వీర్యం అవుతున్న యువత, ఇంటి వద్దకే రేషన్ పై అసహనం, రహదారుల మరమ్మత్తు డ్రైనేజీల దుస్థితి చెత్త పన్ను తదితర సమస్యలను జనసేన అధ్యక్షుల పవన్ కళ్యాణ్ దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. అందుకు ఆయన స్పందిస్తూ జనసేన పీడిత బాధిత ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో భాగంగా రాబోయే రోజుల్లో గ్రీవెన్స్ బాక్సులు ఏర్పాటు చేస్తామని టి.సి.వరుణ్ తెలియజేశారు. స్థానికంగా మీకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను వచ్చి కలవచ్చునన్నారు. మీ



వెంట తాను ఉండడమే కాకుండా సమస్యల పరిష్కారానికి అవసరమైతే పోరుబాట పడతానని వారికి భరోసా ఇచ్చారు. ప్రతి జనసైనికుడు ప్రజల్లో ఉండాలని అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజలకు వివరించి క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని టి.సి.వరుణ్ పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులకు సంపాదన తప్ప అభివృద్ధి పైన ధ్యాస లేదన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల్ని మోసం చేశారన్నారు. మరోసారి ఆయన మాయలో పడి తప్పు చేయొద్దని.. రాజకీయాల పట్ల నీతి నిజాయితీ చిత్తశుద్ధి అంకిత భావం కలిగిన పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన చారిత్రాత్మక సందర్భాన్ని ఏ ఒక్కరు వదులుకోవద్దన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, జనసేన కార్యకర్తలు అధ్యక్షులు టి.సి. వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కి గజమాల వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా కృషిచేసిన నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, రామాంజనేయులు, వారి మిత్ర బృందానికి అభినందనలు తెలియజేసిన అర్బన్ ఇంచార్జ్ & జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు. ఈ సందర్భంగా 2వ డివిజన్ ఇంచార్జ్ రామాంజిని నియమిస్తున్నట్లు టి.సి.వరుణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవి కుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, ప్రాంతీయ మహిళా కమిటీ సభ్యులు పసుపులేటి పద్మావతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శిలు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు రొల్ల భాస్కర్, వెంకటనారాయణ, ధరాజ్ భాషా, హుస్సేన్, చోటు, నగర కార్యదర్శులు సంపత్, అంజి, లాల్ స్వామి, నగర సంయుక్త కార్యదర్శిలు వెంకటరమణ, ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్, పవన్, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**తెలంగాణ (జనస్వరం) :** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ కు చెందిన పోతుగంటి నరేష్ ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మర ణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యుల్ని జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వరరావు పరామర్శించారు. అనం తరం జనసేన పార్టీ తరపున 5000 రూపాయల ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి వాసు, మారుపాక నాగరాజు, సాయి చరణ్, కోమట్రాజు. శ్రీను, మోత్కూరి ఆనంద్ ధారా వెంకట్ మచ్చ పవన్ కళ్యాణ్ బెజ్జం కిరణ్ సట్టు చందు మరియు నేరేడుచర్ల జన సైనికులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి నుండే ప్రపంచానికి గర్వించదగ్గ శాస్త్రవేత్తలను తయారు చేయాలి



**నూజివీడు (జనస్వరం) :** ముసునూరు మండలంలోని రమణక్కపేట జెడ్పీ హైస్కూల్ లో స్కూల్ లెవెల్ సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో మండల విద్యా శాఖ అధికారి రత్నకుమార్, ప్రధానోపాధ్యాయులు శారద పర్యవేక్షణలో, అధ్యాపకుల అధ్వర్యంలో జరిగిన ఈ సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు దాదాపు 100కి పైగా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ తరపున స్కూల్ సిబ్బందితో కలిసి విద్యార్థులకు బహు మతుల ప్రదానం చేసిన పాశం నాగబాబు, త్రినాథ్, గోపి, సాయి. వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే ప్రపంచానికి గర్వించదగ్గ శాస్త్రవేత్తలను తయారు చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే ఆవిష్కరణల మీద మమకారం, ప్రేమ కలిగించేలా పాఠాలు బోధించాలని సూచించారు.

# సీఎం జగన్ జనసేన పార్టీని రౌడీ పార్టీ అనడం చాలా నీచమైన హేయమైన చర్య

**ఏలూరు, (జనస్వరం) :** నరసాపురం సభలో సిఎం జగన్ మోహన్ రెడ్డి జనసేన పార్టీ నీ రౌడీ పార్టీ అనడం చాలా నీచమైన హేయమైన చర్య. దీనిని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నామని పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నరసాపురంలో మత్స్యకారులు దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ మీద జన సైనికుల మీద ఘోరమైన పదాలను ప్రయోగించారు. ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు ఏ పార్టీ వారు రౌడీయిజం గూండాయిజం చేస్తున్నారో అని మర్డర్లు చేసినటువంటి వారు ఆర్థిక నేరస్థులు ఎవరో ఈ రాష్ట్ర ప్రజానీకానికి అందరికీ తెలుసు. దాదాపు 15,16 నెలలు జైలు శిక్ష ఎవరు అనుభవించారు. ఏ ఆర్థిక నేర చరిత్ర నుండి వచ్చి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ముఖ్యమంత్రి ఎలా అయ్యారు. ఈ రాష్ట్ర ప్రజానీకానికి అందరికీ తెలుసు. నువ్వు బాధ్యతగల ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నావని గుర్తు చేశారు. జనసేన రౌడీ సేన అని పదాన్ని ఉపయోగించి ఏదైతే పవన్ కళ్యాణ్ ని చూడగానే నీకు వెన్నులో వణుకు పుట్టి కిందనుంచి కారి ఎక్కడ జనసేన పార్టీ వల్ల పవన్ కళ్యాణ్ వల్ల తన పదవికి ముప్పొస్తుందని భావించి భయభ్రాంతులతో జనసేన పార్టీని రౌడీ సేన అనే పదాలతో మాట్లాడే పరిస్థితికి వచ్చాడు. ఎక్కడైతే ప్రజల పక్షాన నిజాయితీగా మాట్లాడి సమస్యలను ప్రశ్నిస్తూ ఈ ప్రభుత్వాన్ని నిద్రలేపి సమస్య పరిష్కారానికి స్పందిస్తూ ప్రయత్నం చేస్తున్న పవన్ కళ్యాణ్ ని ఎక్కడైనా మీటింగ్ పెడితే ఆయన మీద దత్త పుత్రుడు లేదా 3 పెళ్ళిళ్ళు గురించి మాట్లాడి ఒక దుస్సంస్కారమైన సంస్కృతి ఆ జగన్మోహన్ రెడ్డిదే అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి అనుచరులైన ఎమ్మెల్యేలకి మంత్రులకి ఆయన అభ్యాసాన్ని నేర్పాడని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. జనసేన పార్టీలో పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేటువంటి జనసేన నాయకులు వీర మహిళలు కార్యకర్తలు నిజాయితీగా సేవా సర్వీసులు అందిస్తున్నటువంటి నాయకులు కరోనా టైంలో డబ్బులు లూటి చేసినటువంటిది మీ ప్రభుత్వం అని కరోనా టైంలో జనాలను ఆదుకొని సర్వీస్ అందించి రోడ్లపై ఉన్నటువంటి వారు జనసైనికులు వారికి తినుబండారాలు గాని నిత్యవసర వస్తువులు గాని ఇచ్చినటువంటి వారు జనసేన నాయకులు. అదేవిధంగా ఈ రాష్ట్రంలో కౌలు రైతులను ఆదుకున్న చరిత్ర జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ది. అదేవిధంగా ఉద్దానంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నటువంటి వారికి గవర్నమెంట్ దృష్టికి తీసుకువచ్చే కనువిప్పు కలిగించినటువంటి ఘనత పవన్ కళ్యాణ్ ది. ఇలా ఒక వ్యక్తి చేస్తున్నటువంటి పనిని చూసి నువ్వు ఎంత బాధ పడుతున్నావో నువ్వు ఎంత ఆందోళన చెందుతున్నావు. నిన్న మాట్లాడిన మాటలు వింటుంటే అర్థమవుతుంది దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు చేసే దుష్ప్రచారం మీ పదజాలాలని మార్చుకోవాలి. మీరు రౌడీయిజం నుంచి వచ్చిన వాళ్ళు, మీరు ఆర్థిక నేరం చేసి జైలు జీవితం గడిపి వచ్చినవారు. మీరు అర్థం లేనటువంటి పవన్ కళ్యాణ్ మీద జనసేన పార్టీ మీద రౌడీ సేన అనే పదం ప్రయోగించడం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుండి మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా మీ విధానాలు మార్చుకోండి. ఈ రాష్ట్ర ప్రజానీకం ఎదురుచూస్తోంది. మిమ్మల్ని ఇంటికి పంపించడానికి గంగా నదిలో కలపడానికి అని హెచ్చరించారు. ఇకనుంచి అయినా మీ పదాలను మార్చుకోవాలని తెలియజేస్తున్నానన్నారు. నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఉపాధ్యక్షుడు బొత్స మధు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, జాయింట్ సెక్రటరీ ఎట్రించి ధర్మేంద్ర, నాయకులు నిమ్మల శ్రీనివాస రావు, రెడ్డి గౌరీ శంకర్, వేముల బాలు తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట ఎమ్మెల్యేపై ధ్వజమెత్తిన జనసేన నాయకులు రోసనూరు సోమశేఖర్



**సూళ్లూరుపేట (జనస్వరం) :** పెళ్లకూరు మండలం గుర్రపు తోట నుంచి పాలచ్చూరు గ్రామానికి వెళ్లే రోడ్డుని సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు అత్యంత దారుణంగా తయారైందని స్థానిక సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే సంజీవయ్యపై నిప్పులు చెరిగారు. సుమారు 7 కిలోమీటర్లు ఉన్న టువంటి ఈ రోడ్డుని ఒక దశాబ్దం పాటు ఎమ్మెల్యేగా ఉన్నటువంటి శాసనస భ్యుడు కళ్ళకి కనపడకపోవడం ఆశ్చర్యం వేస్తుందని వాపోయారు. గ్రామాల ప్రజలు అంటే ఈ శాసనసభ్యుడికి చిన్నచూపు మరియు అసలు పట్టదేమో అనిపిస్తుందన్నారు. ఈ రోడ్డుమీద ప్రయాణించే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నా ఎవరూ కూడా పట్టించుకోని పరిస్థితి. అభివృద్ధిని గాలికి వది లేసిన ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ప్రతిపక్షాల్ని విమర్శించడం, మా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని రెండు చోట్ల ఓడిపోయాడు నాయకుడు కాదు లాంటి చౌకబారు మాటలు వైసీపీ ఎమ్మెల్యే అసమర్థతకు అద్దం పడుతుంది అని ఎద్దేవా చేశారు. మీ ముసలి ప్రాయంలో సంజీవయ్య యువసేన అని పెట్టుకున్నప్పుడు ప్రజలు ఎలా నవ్వుకున్నారో, జనం కోసం పుట్టిన జనసేన ను రౌడిసేన అంటే ప్రజలు దేనితో నవ్వాల్లో అర్థం కావట్లేదు అంటూ సోమశేఖర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఉన్న ఈ ఒక సంవత్సరంలో అయినా గ్రామాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని వైసీపీ ఎమ్మెల్యేకి సూచించారు.

# సీఎం జగన్ కు పవన్ కళ్యాణ్ ఫోబియో పట్టుకుంది

- పాలన అంతా పరదాల చాటున పోలీసుల మాటున సాగుతుంది.
- రాష్టానికి నీలి గ్రహణం పట్టుకుంది.
- ఈ రాష్టానికి దుష్ట చతుష్టయం సీఎం జగన్, సజ్జల, వైవీ, విజయ సాయి
- ప్రభుత్వ వ్యతిరేక ఓటు చిలనివ్వనన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో అధికారం పోతుందనే భయం జగన్‌కి పట్టుకుంది
- సీఎం జగన్ సతీ సమేతంగా ఏనాడైనా చర్చికి వెళ్లి ప్రార్థనలు చేశారా?




**విజయవాడ, (జనస్వరం) :** సీఎం జగన్ కు పవన్ కళ్యాణ్ ఫోబియో పట్టుకుందని జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్ అన్నారు. గురువారం తన కార్యాలయం లో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి కి పవన్ కళ్యాణ్ ఫోబియో పట్టుకుందని అందుకనే ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో జనసేన పార్టీ మీద పవన్ కళ్యాణ్ పైన విమర్శలు చేస్తున్నారని, సీఎం జగన్ కి తన పాలనపై నమ్మకం ఉంటే పవన్ కళ్యాణ్ పై విమర్శలు ఎందుకని పవన్ కళ్యాణ్ వైసిపి ముక్త ఆంధ్ర ప్రదేశ్ అనే నినాదంతో పాటు ప్రభుత్వ వ్యతిరేక ఓటు చిలనివ్వమని మాట్లాడుతూ ఉండడం వల్లే జగన్ కి రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదని భయం పట్టుకుందని అందుకే పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్నారని అదేవిధంగా దమ్ము ధైర్యం గురించి మాట్లాడే సీఎం జగన్ పరదాల మాటన పోలీసుల చాటున ఎందుకు పాలన సాగిస్తున్నారో సమాధానం చెప్పాలని, ఈ రాష్ట్రానికి నీలి గ్రహణం పట్టిందని, ఈ రాష్ట్రాన్ని ఆలీబాబా 150 డెకాయిట్లు పాలన చేస్తున్నారని ఈ రాష్ట్రానికి పట్టిన దుష్ట చతుష్టయం సీఎం జగన్ సజ్జల రామకృష్ణారెడ్డి వై వి సుబ్బారెడ్డి విజయసాయిరెడ్డి లేనని, నవరత్నాల పథకాల వల్ల ఒక్క పేద జీవితం కూడా అభివృద్ధి చెందలేదని సంక్షేమ పాలన ముసుగులో రాష్ట్రంలోని సంపద అంతా దోచుకుంటున్నారని సీఎం జగన్ కి కానీ వైసీపీ నాయకులు కానికి దమ్ముంటే నవరత్నాల పథకాల వల్ల రాష్ట్రంలో సామాన్యులు ఎవరైనా ఉన్నతంగా ఎదిగిన ఉదాహరణలు చూపించాలని సవాల్ విసిరారు. సీఎం జగన్ ఏనాడు అంబేద్కర్ కి జగ్జీవన్ రామ్ కి పూలే విగ్రహాలకు నివాళులర్పించలేదని కేవలం రాజశేఖర్ రెడ్డి కి మాత్రమే నివాళులర్పిస్తారని, అంబేద్కర్ జగ్జీవన్ రామ్ పూలె జయంతి వర్ధంతి కేవలం క్యాంప్ ఆఫీసులో ఒక చిత్రపటానికి మాత్రమే పూలమాలలు వేస్తారని ఈ వాస్తవాన్ని రాష్ట్ర ప్రజలందరూ గ్రహించాలని, అదేవిధంగా సీఎం జగన్ తాను క్రైస్తవానికి చెందిన వ్యక్తినని ప్రకటించుకుంటారు కానీ ఏనాడు సతి సమేతంగా చర్చ్ కు వెళ్లి ప్రార్థన చేసిన దాఖలాలు లేవన్నారు. రాబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ పవర్ సెంటర్ అవుతున్నారు కాబట్టే జగన్మోహన్ రెడ్డి పదేపదే విమర్శలు చేస్తున్నారని విమర్శలు మాని అవినీతిని పూర్తిగా తగ్గించుకొని మంచి పాలన అందించడంపై దృష్టి సారించాలన్నారు.

## వీసా - పిసిసి సమస్యలను తొందరగా పరిష్కరించాలి



**రాజంపేట (జనస్వరం) :** రాజంపేటలో అత్యధికంగా యువకులు బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. యువకులు లక్షల రూపాయలు అప్పులు చేసి వీసాలు సంపాదించుకున్నారు. పిసిసి లు రాకపోవడంతో వీసాలకు కూడా టైం అయిపోయి ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు రామ శ్రీనివాస్ బాధితులతో కలసి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీశంకు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ కొత్త జిల్లాల ఏర్పాటుతో గల్ఫ్ వెళుతున్న యువకులకు పీసీసీ లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు సృష్టించలేదు. సరికదా యువత ఉపాధి అవకాశాలు వెతుక్కుంటే అడ్డంకులు కలిగిస్తున్న సమస్యలను పరిష్కరించకపోవడం శోచనీయం. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమల్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీలోకి చేరికలు



**ధర్మవరం (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీ లోకి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని 32 వ వార్డ్ దుర్గ నగర్ కు చెందిన 10 కుటుంబాలు చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు, అలాగే ప్రతి కార్యకర్త సైనికుడిలా గా పనిచేసి జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్మిద్దామని చెప్పి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ షాహిద్, దేవిపురం రామాంజి, సాకే చంద్ర, కంసల శేషు, కంసల ప్రవీణ్, మల్లెల వెంకటేష్, వేలపుమడుగు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థి సాగర అప్పలరాజు కుటుంబానికి జనసేన నాయకుల పరామర్శ



**అరకు (జనస్వరం) :** నియోజకవర్గం పరిధిలో గల బొండం పంచాయతీ రంపుడువలస గ్రామానికి చెందిన విద్యార్థి సాగర అప్పలరాజు జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ సాయిబాబా దురియా, గత్తున్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో పర్యటించి ప్రమాదవశాత్తూ గాయపడిన విద్యార్థి కుటుంబీకులను పరామర్శించారు. ముందుగానే బాధితుడు ఇంటికెళ్లిన అనంతరం గాయపడిన బాధితుడు కనిపించకపోవడం వల్ల వివరాలు అడగగా వైద్యం కోసం విజయ నగరం హాస్పిటల్ కి తరలించి వైద్యం అందించనున్నట్లు తెలిపారు.

## చేనేత గ్రామంలో 29వ రోజు జనంతో జనసేన



**ఆముదాలవలస (జనస్వరం) :** నియోజకవర్గంలోని చిన్న కురంపేట గ్రామంలో జనసేన నాయకులు కొత్తకోట. నాగేంద్ర, కోరుకొండ. మల్లేశ్వరావు, ఎంపీటీసీ విక్రమ్ ఆధ్వర్యంలో చిన్న సాయి భవాని సమిక్షంలో ఈరోజు గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం జనసేనపార్టీ సిద్దాం తాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు ఒక్కప్పుడు చేనేత కార్మికులు విలువైన రోజులు చెప్తూ ఉంటే నిజంగా చాలా బాధాకరంగా అనిపించిందన్నారు. వచ్చే ఎన్నిక ల్లో జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని సీఎం చేస్తే మళ్ళీ పాత రోజులు వస్తాయి అని వారికి అండగా ఉంటాం అని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సైరిగాపు. సంతోష్ నాయుడు, కోమల్, మోహన్, కిరణ్ రుద్ర, సాయి, అభి, మహేష్, ప్రదీప్, వినోద్ మరియు గ్రామ ప్రజలు, జనసైనికులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకి భరోసాగా జనసేన

### మైలవరం జనసేన నాయకులు



**మైలవరం (జనస్వరం) :** గత కొంత కాలంగా మత్స్యసంపద తగ్గు ముఖం పడటం వల్ల చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు సరైన చాపలు అనుకున్నంత స్థాయిలో లభించకపోవడంతో జీవనాధారం కోల్పోతున్న సమయంలో జనసేన పార్టీ వారికి అండగా నిలిచింది. మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని జనసేన పార్టీ ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు తుమ్మలపాలెం ఎంపీటీసీ పోలిశెట్టి తేజ ఆధ్వర్యంలో తమవంతు సహాయంగా సుమారు పాతికవేల చేప పిల్లలను మైలవరం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల గాంధీ చేతుల మీదగా కృష్ణ నదిలో విడుదల చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల లక్ష్మీ, గ్రామ అధ్యక్షుడు తిరుమల శెట్టి పవన్, గ్రామ జనసేన పార్టీ నాయకులు చెల్లు పూర్ణచంద్రరావు, శీలం నరేష్, చెల్లు చంటిబాబు, జనసేన పార్టీ కార్యకర్తలు హాజరవ్వడం జరిగింది.

## జనసేనలో చేరికలు



**విజయనగరం (జనస్వరం) :** ప్రముఖ ఎం.ఎస్.ఎన్. విద్యా సంస్థల అధినేత, ప్రముఖ సంఘసేవకులు, సీనియర్ రాజకీయ విశ్లేషకులు, సీనియర్ రాజకీయ నాయకులు ఎం.సత్యనారాయణ(ఎం.ఎస్.ఎన్) జనసేన పార్టీలో శుక్రవారం ఉదయం, తాటిపూడి దగ్గరలో ఉన్న గ్రీన్ బ్రీజ్ రిసార్ట్స్ లో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు ఎం.ఎస్.ఎన్ మాట్లాడుతూ యువత భవిష్యత్ కోసం నూతన రాజకీయాలకు శ్రీకారం చుట్టిన పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరానని, గతంలో ప్రజారాజ్యం పార్టీలోనూ, వైసిపిలో పనిచేశానని, నాదెండ్ల మనోహర్ మీ అనుభవంతో జనసేన బలోపేతంనకు కృషి చేయాలని అనడం నాకు ఎంతో తృప్తి చెందానని, ఇదేనూతన ఉత్తేజంతో జనసేనపార్టీ 2024లో గెలుపు దిశగా అహిర్నిశలు పని చేస్తానని అన్నారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, ఎం.సత్యనారాయణ, త్యాడ రామకృష్ణారావు(బాలు) పార్టీ పెద్దలు నాదెండ్ల మనోహర్ ను సత్కరించారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నాను

**గుంటూరు, (జనస్వరం) :** సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా గుండారావు పేట నందు గల చర్చ్ నందు క్రీస్తు ప్రభువు యొక్క గొప్పతనాన్ని గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు క్రీస్తు చెప్పిన విలువైన వాక్యాలతో అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగాన్ని ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ, అలాగే మా పార్టీ సిద్ధాంతంలో ఒకటి అయినా మతాల ప్రస్తావన లేని రాజకీయ చేస్తాం అని జనసేనపార్టీ తరపున సంసిద్ధంమయ్యేలా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాల రావు, ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, దళిత నాయకులు కొర్రపాటి నాగేశ్వర రావు, 23వార్డు నాయకులు దలవాయి కిషోర్, నగర సంయుక్త కార్యదర్శి నెల్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు నియోజకవర్గ సమస్యల గురించి పిఏసి సభ్యులు నాగబాబుకి వివరించిన నలిశెట్టి శ్రీధర్



**హైదరాబాదు (జనస్వరం) :** జన సేన పార్టీ పిఏసి సభ్యులు కొణిదల నాగబాబుని హైదరాబాద్ లోని జనసేన పార్టీ కార్యాలయం లో నెల్లూరు జిల్లా కావలి నియో జకవర్గ ఇన్చార్జ్ అలహరి సుధాకర్, సూళ్ళూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్‌తో కలసి ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ సమస్యలు నడికుడి శ్రీకాళహస్తి రైల్వే పనులలో రాష్ట్ర ప్రభుత్వం తన వంతు నిధులు కేటాయించని కారణంగా జరుగుతున్న జాప్యం, ఆత్మకూరు మెట్ట ప్రాంత రైతుల వరప్రదాయని ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, నియోజకవర్గ రైతాంగం ప్రధాన సమస్య అయిన, చుక్కల భూముల సమస్యను సుమోటోగా పరిష్కరించడం, సోమశిల జలాశయం ముం దు భాగంలో దెబ్బతిన్న ప్రాంతానికి మరమ్మతులు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, అద్వానంగా ఉన్న నియోజకవర్గ అంతర్గత రోడ్ల పరిస్థితి తదితర విషయాల గురించి నాగబాబుకి విన్నవించడం జరిగింది.

## 30వ రోజు జనంతో జనసేన

**ఆముదాలవలస (జనస్వరం) :** నియోజకవర్గంలోని చిన్న గొల్లపేట గ్రామంలో జనసేన నాయకులు కొత్తకోట. నాగేంద్ర, కోరుకొండ. మల్లేశ్వరావు, ఎంపీటీసీ. విక్రమ్ ఆధ్వర్యంలో చిన్న సాయి భవాని సమక్షంలో గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం జనసేనపార్టీ సిద్దాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరించారు. 10మంది పిల్లలకు రెండు ప్రాథమిక పాఠశాలు ఉన్నాయన్నారు. ఇద్దరు పిల్లలు రాకపోతే రెండు పాఠశాలలు సెలవు ఇవ్వాల్సి వస్తోందని అన్నారు. రోడ్లు సమస్య, కాలువలు లేకపోవడం ఇంటి ముందు మురికి నీరు నిల్వ వుండడం వలన పిల్లలు అనారోగ్యానికి గురి అవ్వడం జరుగుతోందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జనసైనికుడిని పరామర్శించిన జనసేన నాయకులు భాను కిరణ్



**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలలోని సిద్దిపురం పంచాయతీ పరిధిలోని అనసూయ నగర్ కి చెందిన పత్తిపాటి వెంకటరమణయ్యకి వెంగారెడ్డి పాలెం సమీపంలో బైక్ ఆక్సిడెంట్ కావడం జరిగింది. బైక్ ఆక్సిడెంట్ లో వెంకటరమణయ్యకి కుడి కాలు తీవ్రంగా గాయపడినది. ఆ విషయం తెలుసుకున్న జనసేనపార్టీ ఆత్మకూరు నియోజవర్గ ఉపాధ్యక్షుడు దాడి భాను మెడికవర్ హాస్పిటల్ కి వెళ్లి గాయపడిన పత్తిపాటి వెంకటరమణయ్యని పరామర్శించి, పండ్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ రమణయ్యకి జనసేనపార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగం మండల నాయకులు ఆకులేటి సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# "జేపీస్పీ గ్లోబల్ టీం"తో రాయపాటి అరుణ జూమ్ కాల్ సమావేశం

అమరావతి, (జనస్వరం) : జేపీస్పీ గ్లోబల్ టీం వ్యవస్థాపకులు సురేష్ వరికూటి, పద్మజ రామిశెట్టి అధ్యక్షతన వివిధ దేశాల ఎన్ఆర్ఐ జనసైనికులతో జూమ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ వివిధ దేశాల జనసైనికులతో జూమ్ సమావేశం కావడం చాలా ఆనందంగా ఉన్నారు. అన్ని దేశాల జనసైనికులను ఒక తాటిమీదకు తీసుకురావడానికి కృషి చేస్తున్న జేపీస్పీ గ్లోబల్ టీమ్ సభ్యులకు కృతజ్ఞతలు చేశారు. ఇలా అన్ని దేశాల వారు ఐక్యమత్యంగా ఉండటం వల్ల జనసేనపార్టీ ఐక్యతను సూచిస్తుంది అన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లో జనసేన పార్టీ ప్రాధాన్యం ఇస్తుంది అని చెప్పడానికి నేనే గొప్ప ఉదాహరణ అని అన్నారు. ఒక సాధారణ మధ్య తరగతి గృహిణిగా ఉన్న నేను నేడు జనసేన పార్టీ అధికార ప్రతినిధిగా ఉండడం అనేది పవన్ కళ్యాణ్ ఆశయాలకు నిదర్శనం అన్నారు. కళ్యాణ్ తరచూ చెబుతూ రబ్బరు చెప్పులు వేసుకున్న వారిని రాజకీయాల్లో ఉన్నత స్థానాన్ని నిలబెట్టడమే నిజమైన ప్రజాస్వామ్యం అంటారు. గతంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ జనసేనపార్టీలో 33% రాజకీయ అవకాశాలను కల్పించడం చూసామన్నారు. సాధారణ ప్రజల్లో టీడీపీ, జనసేన రెండూ ఒకటే అనే భావనను వైసీపీ ప్రభుత్వం ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. సామాన్య ప్రజలకు అర్థం అయ్యేలా జనసేనపార్టీ ఎవరి పల్లకీలు మోయడానికి లేదు సామన్య ప్రజానీకాన్ని గెలిపించడానికి జనసేనపార్టీ సింహాసనం అధిరోహిస్తుందని తెలియజేయ గలగాలి. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రజల్లోకి తీసుకెళ్లడం మన అందరి మీద ఉన్న బాధ్యత అన్నారు. చాలా నియోజకవర్గాలలో ఇంచార్జ్ లు లేరన్నది వాస్తవమే. కానీ దానికి విభిన్న కారణాలు లేకపోలేదని చెప్పారు. గతంలో ఇంఛార్జ్ లు చివరి నిమిషంలో ఇతర పార్టీలోకి జంప్ అవడం, సమస్యల మీద బలంగా పోరాడుతున్న నాయకుల మీద ప్రభుత్వ ఒత్తిళ్లు, ఇలా చాలా కారణాలు ఉన్నాయన్నారు. త్వరలోనే పవన్ కళ్యాణ్ బస్సు యాత్ర ఉంటుందని, ఆలోపే అన్ని నియోజకవర్గాలకు ఇంఛార్జ్ లు, కమిటీలు పూర్తి చేసే ఆలోచన పార్టీ పెద్దలలో ఉందని తెలియజేసారు. ఏ పార్టీకి లేనంతగా మనకి సోషల్




మీడియా వ్యవస్థ ఉంది. కానీ ఒకే తాటిమీదకు జనసైనికులను, వీరమహిళలను తీసుకురాగలిగితే మరింత జనసేన సోషల్ మీడియా బలోపేతం చేసే అవకాశం ఉంది. పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లనన్నారు. త్వరలోనే సోషల్ మీడియా కమిటీలు వేస్తామని భరోసా ఇచ్చారన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ ఖజానాను ఉపయోగించి టీమ్ జగనన్న అనే సోషల్ మీడియా వ్యవస్థను నడుపుతున్నారు. జగన్ తన వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నాడనేది జగమెరిగిన సత్యం. వాటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మన అందరి మీద ఉంది. కళ్యాణ్ రాత్రికి రాత్రి సీఎం అవ్వాలని పదవి ఆకాంక్ష లేదని, వ్యవస్థ నాశనం అవుతోందని బాగు చేయాలంటే ప్రక్షాళన కోసం సీఎం అవ్వాలని కోరుకున్నారు. నాసేన కోసం నా వంతు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఎన్నారై జనసైనికులు, వీరమహిళలు విజయవంతం చేయాలని కోరారు. వివిధ నియోజకవర్గ ఎన్ఆర్ఐ జనసైనికులు తమ సందేహాలను రాయపాటి అరుణని అడగ్గా వారికి ఓపికతో సమాధానాలు ఇచ్చారు. అలాగే వారి నుండి సూచనలు, సలహాలు తీసుకొని వాటిని అమలుపరిచేలా కృషి చేస్తానన్నారు. ఈ జూమ్ సమావేశంలో ఈ కింది ఎన్నారై జనసైనికులు, వీరమహి ళలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ సీఎం కావాలనేదే ప్రజల ఆకాంక్ష

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు (జనస్వరం) : సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 194వ రోజున 43వ డివిజన్ కుమ్మరి వీధి ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్య లను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ రెడ్డి నిరంకుశ విధానాలతో విసిగి వేసారిపోయిన ప్రజలంతా పవన్ కళ్యాణ్ వైపు చూస్తున్నారని, పవనన్నని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయనే నమ్మకంతో ఉన్నారని, ఆ విషయం ఈ ప్రాం తంలో ఇంటింటికీ తిరుగుతుంటే స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. రానున్న ఎమ్మెల్యే ఎన్నికలు ఎప్పుడు జరిగినా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా రెపరెపలాడడం ఖాయమని అన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో గెలిచి నెల్లూరు నగరాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రహారం గ్రామానికి చెందిన యువత జనసేన పార్టీలోకి చేరిక



శృంగవరపుకోట (జనస్వరం) : జనసేన పార్టీ పి.ఎ.సి. చైర్మన్ నాదెండ్ల మనోహర్ శృంగవరపుకోట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వబ్బిన సత్యనారాయణ, పెదిరెడ్డి రాజశేఖర్, సీనియర్ నాయకుడు వబ్బిన సన్యాసి నాయుడు, బొలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయ డం జరిగింది. అగ్రహారం గ్రామానికి చెందిన యువతకు జనసేన పార్టీలోకి చేరికలు జరిగాయి. ఈ సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గం సమస్యలు గురించి వివరించి మనోహర్‌కి వివరించడం జరిగింది. విజయనగరం జిల్లాలో ఇంచార్జ్ లు, మండలం ఇంచార్జ్ లు గ్రామ కమిటీలు బాధ్యత ఇస్తే పార్టీ గుర్తు "గాజు గ్లాసు" ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవకాశం వుంటుందని జనసైనికుడు కోల మధు చెప్పారు. అదే విధంగా గ్రామాల్లో అభివృద్ధి కుంటి పడిందని గ్రామానికి కనీసం సి.సి రోడ్డు ను బాగుచేయడాని పంచాయతీ లకు నిధులు మంజూరు చేయకుండా పక్క దారి పట్టిందని అన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు అధికారంలో వున్నా, లేనట్టు పరిస్థితి నెలకొంది.

## కౌముది విద్యాసంస్థల అధినేత పాదిలాపు స్వామినాయుడు, పాత్రుని పాపారావు జనసేనలో చేరిక



శృంగవరపుకోట (జనస్వరం) : జనసేన పార్టీ పి.ఎ.సి. చైర్మన్ నాదెండ్ల మనోహర్ శృంగవరపు కోట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వబ్బిన సత్య నారాయణ, పెదిరెడ్డి రాజశేఖర్, సీనియర్ నాయకుడు వబ్బిన సన్యాసి నాయు డు, బొలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అగ్రహారం గ్రామానికి చెందిన యువతకు జనసేన పార్టీలోకి చేరికలు జరిగాయి. ఈ సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గం సమస్యలు గురించి వివరించి మనోహర్‌కి వివరించడం జరిగింది. విజయనగరం జిల్లాలో ఇంచార్జ్ లు, మండలం ఇంచార్జ్ లు గ్రామ కమిటీలు బాధ్యత ఇస్తే పార్టీ గుర్తు "గాజు గ్లాసు" ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవకాశం వుంటుందని జనసైనికుడు కోల మధు చెప్పారు. అదే విధంగా గ్రామాల్లో అభివృద్ధి కుంటి పడిందని గ్రామానికి కనీసం సి.సి రోడ్డు ను బాగుచేయడాని పంచాయతీ లకు నిధులు మంజూరు చేయకుండా పక్క దారి పట్టిందని అన్నారు. గ్రామాల్లో సర్పంచ్ లు అధికారంలో వున్నా, లేనట్టు పరిస్థితి నెలకొంది.

## పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సఖి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన సామాజిక కార్యక్రమం



పిఠాపురం (జనస్వరం) : ప్రభుత్వ ఆసుపత్రిలో సఖి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన సామాజిక కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పిఠాపురం జనసేన పార్టీ ఇంఛార్జి మాకినీడి శేషుకుమారి పాల్గొన్నారు. లయన్స్ సఖి క్లబ్ సభ్యుల సహాయక దృక్పథాన్ని ఆమె కొనియాడారు. లయన్స్ సఖి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో పేషెంట్లకు ఆహారం పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడాతూ ఈ మహోన్నత కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందకరం, తను కూడా సఖి క్లబ్ లో భాగస్వామ్యం కావడం నాకు ఆనందదాయకం అన్నారు. పిఠాపురం నియోజవర్గంలో సఖి క్లబ్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేసినందుకు క్లబ్ సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేసి సమాజానికి సఖి క్లబ్ ద్వారా మహిళలు సేవ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సఖి ప్రెసిడెంట్ అరుణ కుమారి, సభ్యులు నాగలక్ష్మి, అమ్మాజీ, రమణి, జిల్లా జనసేన నాయ కులు మొగలి అప్పారావు, చీకట్ల శ్యామ్ కుమార్, బుర్రా సూర్యప్రకాష్, మేళం రామకృష్ణ, కసిరెడ్డి నాగేశ్వరరావు, కొనమంచిలి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సమస్యల మీద వినతిపత్రం స్వీకరణకు కూడా జంకుతున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు

### చెన్నారెడ్డి మనుక్రాంత్

నెల్లూరు (జనస్వరం) : ప్రజలు సమస్యల మీద వినతిపత్రం స్వీకరణకు కూడా జంకుతున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నెల్లూరు కార్పొరేషన్లోని స్థానిక సమస్యలు మీద నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి మున్సిపల్ కమీషనర్ గారికి వినతిపత్రం ఇవ్వటానికి నెల్లూరు మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్న వారిని భారి సంఖ్యలో పోలీసులు లోపలికి రానివ్వకుండ ఆంక్షలు విధించారు. తదుపరి కార్యకర్తలను రానివ్వకుండ నాయకులను మాత్రం పరిమితి సంఖ్యలో లోనికి అనుమతించారు. లోనికి వెళ్లేటప్పటికి ఉదయం నుంచి మూడు సార్లు అపాయింట్మెంట్ రీషెడ్యూల్ చేసి కూడ మున్సిపల్ కమీషనర్ హరిత గారు అందు బాటులోకి రాలేదు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ మాట్లాడుతూ, నెల్లూరు



మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మేము పర్యటిస్తున్నపుడు అనేక సమస్యలు ప్రజలు మా దృష్టికి తీసుకొని వచ్చారు. రోడ్ల దుస్థితి దోమల సమస్య డ్రైనేజి కాలువలు పూడికలు తీయకపోవడం కుక్కలు, పందుల స్వైరవిహారం చెత్త సేకరించటంలో జాప్యం 1. నెల్లూరు నగరంలో ఇటీవల పడిన వర్షం వలన రోడ్లు అన్ని జలమయం అయిపోయాయి. మున్సిపల్ పరిధిలో రోడ్లు వేసిమరల అండర్ గ్రౌండ్ వాటర్ పైపులైన్స్ త్రవ్వి ఆ రోడ్లన్ని అస్తవ్యస్తం అయిపోయాయి. 2. నెల్లూరు నగరంలో పన్నులు వసూలు చేసుకునే ఇల్లుతప్ప, ఏ పాయింట్లో చెత్తను క్లియర్ చేయండం లేదు, వాటి వల్ల దుర్వాసన, దోమలు ఎక్కువగా అయిపోయినాయి. వాటిని పట్టించుకోవడంలేదు. 3. అంతే కాకుండ రోడ్లల్లో పగలు, రాత్రుళ్లు వీధి కుక్కలు, పందులు వలన ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడు తున్నారు. 4. మురుగు ఏర్పడటం వలన దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ విషజ్వరాలు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు కూడా ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్‌తో పాటు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర నాయకులు గుత్తు శ్రీకాంత్, కంతర్, అక్కిశెట్టి శ్రీధర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.